REGD. NO. A. 18　　విడి ప్రతి 0-20 న. పై　　శుక్రవారం 21-7-61

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 29

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ పరిస్థితి ఆందోళనకరం



రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యపరిస్థితి అకస్మాత్తుగా ఆందోళనకరంగా పరిణమించింది. 19 తేది సాయంకాలం ఒకసారి, 20 తేది మధ్యాహ్నం ఒకసారి వారు రక్తంవాంతి జేసుకున్నారు. అవసర పరిస్థితుల్లో శస్త్ర చికిత్సకు అనుకూలంగా వుండుటకు నిన్న వారిని నర్సింగ్ హోంలో చేర్చారు. 20 తేది రాత్రి శ్రీ ప్రసాద్ ప్రశాంతంగా గడిపారని తెలుస్తున్నది. ఈరోజు వారికి రక్తం ఎక్కించారు. ఆపరేషన్ అవసరంలేదని డాక్టర్లు ప్రకటించారు. పరిస్థితి నిలకడగావున్నది.

హైదరాబాదు లేఖ

అభ్యర్థుల నిర్ణయంలో నాయకుల మధ్య జిల్లాల పంపకం?

గత ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయిన 47 శాసనసభ్యత్వ స్థానాలకు కాంగ్రెసుఅభ్యర్థులను కేంద్ర ఎన్నికలసంఘానికి సిఫారసు చేసేందుకుగాను, రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల సంఘం మంగళవారంనుంచి యిక్కడ సమావేశమౌతున్నది. ఈ సమావేశానికి అఖిల భారత కాంగ్రెసు పర్యవేక్షకులుగా శ్రీ ఏ. వి. థామస్, యం. వి. కృష్ణప్ప గారలు వచ్చారు. వారిసమక్షంలో గాంధీభవన్‌లో ఎన్నికలసంఘం సమావేశమైంది. లాంఛనంగా సమావేశం ప్రారంభం కావడానికిముందు శ్రీ అల్లూరి, కళ్లంరాజు, బ్రహ్మానందరెడ్డి గారలు ఒకచోటజిల్లా మంతనాలు జరిపి, వీలైనంతవరకు ఏకగ్రీవసిఫారసులు పైకిపంపాలనే అంగీకారానికి వచ్చారు. ఈ మూర్తిత్రయ జనాంతిక మంతనాలలో, జిల్లాలను పంచుకునేందుకు ఒక మౌఖికమైన ఒప్పందం కుదిరిందని తెలిసింది. 47 నియోజకవర్గాలలో ఇరవైదాక నియోజకవర్గాలలో ఎటుదిరిగీ కాంగ్రెసుగెలుస్తుందనే నమ్మకం యీ నాయకులకే లేనందున, యిప్పుడే పేర్చేరు కుంపట్లు పెట్టుకోడానికి యెవ్వరూ యిష్టపడకపోవటంవల్ల యీ జిల్లాలపంపకం కుదిరింది. ఐతే యీ ఒప్పందం కుదిరినా, గెల్చిన నియోజకవర్గాలలో అభ్యర్థుల సిఫారసు వచ్చేసరికి కొత్తకుంపట్లు తయారౌతాయని తోస్తున్నది.

జిల్లాల పంపిణీ ఒప్పందం ప్రకారం, పి. వి. జి. రాజుకు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు; కళ్ళంరాజుకు తూర్పుగోదావరి; అల్లూరికి పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలు; అనంతపురం గుంటూరులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి; ఏ. సి. కి నెల్లూరు; సంజీవయ్యకు కర్నూలు, కడప జిల్లాలు; చిత్తూరు విషయంలో బ్రహ్మానందరెడ్డి, కళ్ళంరాజు లిద్దరూ పప్పగించినట్లు తెలుస్తోంది. గుంటూరుజిల్లా వ్యవహారంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మంతెన వెంకట్రాజు, కల్లూరి చంద్రమౌళిని సంప్రదించాలని కూడా అనుకున్నారనీ; దానికి వారు యిష్టపడ్డారనీ కూడా తెలుస్తోంది.

ఇక తెలంగాణాకు సంబంధించినంతవరకు యిక్కడ ఎలక్షన్ కమిటీ సభ్యులైనవారెవ్వరూ ఫలానాజిల్లాకు నేను నాయకుడినని చెప్పుకో లేకుండా వున్నారు. అధవా అట్లా ఏ వి. బి. రాజో, జె. వీ. రావో చెప్పుకున్నా ఒప్పుకోనేవారూ అరుదే. అందువల్ల యిక్కడి పరిస్థితిని ఉమ్మడిగా పరిశీలిస్తారట. ఐతే కమిటీలో సభ్యులుగా వున్న వి. బి. రాజా, జె. వి., పి. వి. ల "పాకెట్ మనుష్యులు" కొద్దిమంది విషయంలో మాత్రమే నిస్పేచి.

ఈ విధమయిన మౌఖికమైన ఒప్పందం ప్రకారం మంగళవారం రాత్రికే 30 స్థానాలలో అభ్యర్థులను ఎంచుకోవటం జరిగింది. నిర్ణేతలలో హెచ్చుమంది ఫ్రెంటువారేనని వినికిడి. ఐతే ఇదంతా ఒక రాజకీయ తంత్రగర్భితమే అనిపిస్తోంది. రాష్ట్రం మొత్తం మీద "ఇన్ని సిఫారసులు చేశాం" అని చెప్పుకోడానికి యివి లెక్కకు వస్తాయేగాని ఎన్నిజరిగినా, 30 సిఫారసు అభ్యర్థుల్లో గెల్చేవారు తక్కువేగదా! అందువల్ల యివ్వాళే ముఠాలవారి అభ్యర్థుల లెక్కకట్టడానికి వీలు లేకుండా, ఇటు ఫ్రెంటువారుకూడా 'ఏకగ్రీవత' కు అంగీకరించారు.

33 శాసనసభ స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం

33 శాసనసభ స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం

గతపర్యాయం ఓడిపోయిన 47 శాసనసభ స్థానాలలో 33 స్థానాలకు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం అభ్యర్థులను నిర్ణయించి ప్రకటించింది. అయిదు పార్లమెంటు స్థానాలలో ఒకరెండింటి విషయం తేలాలట. 7, 8 సీట్లకు సంబంధించిమాత్రం రెండేసి పేర్లు సిఫారసు జేశారని, తక్కిన అన్ని స్థానాల విషయంలో ఏకాభిప్రాయం కుదిరిందని తెలుస్తున్నది.

ఇట్లా ఎవరి కారణాలకువారు ఏకగ్రీవముగా పంపిణీ ఒడంబడికకు యిచ్చగించారు.

◆ ◆ ◆

కమ్యూనల్ జి. ఓ. ను ఉపసంహరించడంగాని, వాయిదా వేయడంగాని జరుగదని, అది అమలు జరుపబడి తీరుతుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్పష్టంగా ప్రకటించారు.

◆ ◆ ◆

బేగంపేటలో సెక్రెటేరియట్ భవనాలను నిర్మించే నిర్ణయంలోకూడా మార్పులేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారంటారు. కార్పొరేషన్ తీర్మానాన్ని ప్రభుత్వం ఖాతరు చేయదలచుకోలేదన్నమాట.

—

శీతలపేటికలో వుంచబడిన చేనేత రాజకీయాలు

ఆంధ్ర, హైదరాబాదు చేనేత సహకారసంఘాల ఆర్థిక స్థితిగతుల పరిశీలనకు కమిటీ నియామకం జరుగనున్నదనే వార్త దాని అంతర్గత రాజకీయాలను తొలిసారిగా రచ్చకు లాగగల్గిన గౌరవం 'జమీన్‌రైతు'కు లభించిందని విజ్ఞులు భావిస్తున్నారు.

ఇకపోతే యిపుడు మరో తరమరమా ప్యాన్నికూడా బయటకు లాక్కురాగల్గే అవకాశంకూడా లభిస్తున్నది.

గతవారం ఉభయ చేనేతసహకారసంస్థల సంలీనం విషయమై ఆక్షేపణలు తెల్పుతూ, మెలకువగా యీ వ్యవహారంలో మెలగాలనీ, లేకుంటే అనేక అపాయములకు, కాంగ్రెసుగ్రూపుల మార్పిడ్లకు దారితీసే ప్రమాదం వున్నదని ముఖ్యమంత్రికి కొందరుసన్నిహితులు సలహాయిచ్చారనీ, అందువల్లనే యీ చేనేత సంఘాల సంలీన వ్యవహారం, ఆర్థికపరిస్థితుల విచారణలాంటి విషయాలను జాగ్రత్తగా, అన్ని దృక్కోణాలనుంచి పరిశీలించి నింపాదిగా సముచిత చర్యలు గైకొనవలసిందిగా ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డికి అప్పగించారని తెలుస్తోంది. అంటే యిక ఈ సమస్యలు ఎన్నికల అనంతరందాకా శీతల పేటిక (Cold Storage) లో భద్రపరచబడి వుంటాయని తలంచబడుతున్నది.

జిల్లా రాజకీయాలనుబట్టి మంతెన వెంకటాద్రితో మహా తీవ్ర వ్యతిరేకతవున్నా, ఇతరత్రా ముఖ్యమంత్రి వర్గానికి హితుడుగా, (సన్నిహితుడుగా అనికూడా అనుకుందాం) వుంటున్న 'పగిడి' ఒకవంక, కోరకవంక తనతోనే కలసివుంటున్న మంత్రి లక్ష్మణ్ ల మధ్య అనేక యితర కారణాలవల్ల బయలుదేరిన స్పర్ధను పెరిగిపోనివ్వటం శ్రేయస్కరంగాదనే దూరదృష్టితో, ముఖ్యమంత్రి ఆలోచించి యీ విషయానికి యిలా 'శీతల పేటిక ప్రవేశోత్సవం' జరిపారు.

... నిర్మల ...

కాఫీపొడి - కాఫీగింజలు

స్పెషల్ కాఫీపొడి	400 గ్రాములు	రూ. 3—25
ప్లాంటేషన్ కాఫీపొడి "A"	400 గ్రాములు	3—00
హొటలు కాఫీపొడి	400 గ్రాములు	2—75

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.

నీలగిరి గుండు కాఫీగింజలు	1 కిలో	రూ. 5—40
" "A" బద్ద "	1 కిలో	5—10
రోబస్టా గుండు కాఫీగింజలు	1 కిలో	3—90

☞ పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషన్.

గ్రాము : నిర్మల　　ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

ధాన్యం అమ్మకమునకు

టెండర్లు

* * * *

నెల్లూరుజిల్లా, కోవూరు తా॥ గండవరం గ్రామంలో వెంచేసియుండు శ్రీ పునయాశ్వేశ్వర, వేణుగోపాల లక్ష్మీనృసింహస్వాముల దేవస్థానముల తా॥ మొలగొలుకులు ధాన్యం

88 పుట్లు విక్రయించబడును.

టెండర్లు చేయువారు 29-7-61 తేదీలోగా పై దేవస్థానం యెగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పంపుకోవలయును.

వివరములు: దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—బి. సుబ్బారెడ్డి,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కావలి సబార్డినేట్ జడ్జిగారికోర్టులో

O. S. 31 of 57. I. A. 1049 of 60.

(1) కొమరా వెంకయ్య వగైరాలు
—పిటీషనర్లు - వాదులు.

(1) పుచ్చలపల్లి బలరామిరెడ్డి వగైరాలు
—రెస్పాండెంట్లు - ప్రతివాదులు.

7-వ రెస్పాండెంటు:-
కలవకొల్లు నాగభూషణయ్య.

యీ నెంబరులో తీసికొనిన దావాను రిస్టోరు చేయవలసినదిగా కోరి వాదులు పిటీషనర్లు పిటీషన్ దాఖలు చేసినందుకు నోటీసు నిమిత్తం 25-7-1961 తేదీకి వాయిదా నిర్ణయించబడినది. గనుక సదరు పిటీషన్‌లో 7-వ రెస్పాండెంటు తనకుగల ఆక్షేపణలను పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేనియెడల కోర్టువారివలన వాయిదాలో ఎక్స్‌పార్టీ చేయబడును.

— వై. జానకిరామయ్య—వాదుల అడ్వకేటు.

అనంతపురం డి. ము. కోర్టులో

O. S. 312 of 47. E. P. 80 of 60.

అవధానం లక్ష్మీనరసప్ప —వాది.
కాటోటి నరసింహామూర్తాచార్లు—ప్రతివాది.

ప్రతివాది యొక్క షెడ్యూలు దాఖలా యింటిని పై కోర్టువారి యెదుట 7-9-1961 తేదీ పగలు 11 గంటల లగాయతు యేలము వేయబడును. పవాలు చేయవచ్చును.

— షెడ్యూలు —

అనంతపురం రి. డి. అనంతపురం సబ్ డి. చేరిన అనంతపురంలో పాత వార్డు నె 1 రు, క్రొత్త వార్డు నె 2 రు, బ్లాకు నె 21.B రు. స. నె 2041 రు, క్రొత్తడోర్ నె 11 రు, పాత డోర్ నె 9 రు, అ. నె 211 రు గల యింటికి చెక్కుబందీ:- [తూ] అత్తారు భాషాసాయి పూలతోట [ద] మస్తాన్‌సాబు యిల్లు [ప] రోడ్డు [ఉ] శాడికర్తి వెంకోబాచార్ల యిల్లు. యీ మధ్యగల [తూ-ప]25 గజాలు [ఉ-ద] 12 గజాలు గల్గి 1 పెద్దపడసాల పెద్దకూము వెంకోబాచార్ల యింటికి గల బావినీటి హక్కుతో సహా.

—జి. శ్రీరాములు - వాదివకీలు.

దోను డి॥ ము॥ కోర్టులో

O. S. 141 of 1957. E. P. 3 of 1961.

ఆర్. చలమయ్య ... —వాది.
బి. హనుమంతరెడ్డి —ప్రతివాది.

యేలము ప్రకటన:- ప్రతివాది తా॥ కొసం కల్లోని సర్వే నె 803 రు పైకి యె 2-20 లు భూమిని 25-8-61 తేదీన పై కోర్టులో యేలము వేయబడును.

— యస్. కృష్ణమాచార్యులు,
వాది అడ్వొకేటు.

జమీన్‌రైతు

శ్రీ ప్లవ, ఆషాఢ శుద్ధ అష్టమి
21-7-1961 - శుక్రవారం

ప్రకృతి విజృంభణ

ప్రకృతి క్రోధాగ్నికి గురికావడం, వరదలు వెల్లువలకు నష్టపడడం మనదేశానికి క్రొత్త గాదు. కాని ఈ సంవత్సరం ఒక్కసారిగా దక్షిణాది అన్నిరాష్ట్రాలను చిన్నచూపు చూచింది ప్రకృతిమాత!

అధికవర్షాలు, కాలెరూ నది పొంగుతో కేరళ; కావేరి వరవళ్లతో బంగారు పండే తంజావూరు ప్రాంతం; తుంగ, వరద, భీమవరదలతో మైసూరు; కృష్ణ వెల్లువలతో ఆంధ్ర; మహానది విజృంభణతో ఒరిస్సా రాష్ట్రాలు తీవ్ర కష్టనష్టాలకు గురియైనవి. మద్రాసు, కేరళ రాష్ట్రాలలో జననష్టం గూడా సంభవించింది. ఇక నర్మద, బ్రహ్మపుత్ర, గంగ, యమున నదులు రౌద్రాకారాన్ని దాల్చుతున్నవి. ఇవి కలిగించే బీభత్సంమున్ముందు వుండబోతుంది.

ఇన్నిరాష్ట్రాలలో జరిగిననష్టం ఒకఎత్తు, ఒక్క పూనానగరానికి సంభవించిన విపత్తు ఒక ఎత్తు. పూనానగరం గుండా పారే ముత్తానది ఒక్కసారి గట్లుత్రెంచుకొని ప్రవహించింది. పూనానగరానికి సమీపంలోవున్న పన్షత్, ఖడక్‌వాసలా డ్యాములు గండ్లుపడినవి. పూనానగరం జలార్ణవమైపోయింది. పూరిపాకలు, చిన్న యిండ్లు నేలమట్టమైనవి; పెద్దపెద్ద భవనాలు మొదటి అంతస్థులు నీటిలో మునిగిపోయినవి; మంచినీటి సరఫరాలేదు; విద్యుచ్ఛక్తి ఆగిపోయింది; టెలిఫోన్, టెలిగ్రాం తపాలా సౌకర్యాలు బంద్‌అయినవి; రాకపోకలు నిల్చిపోయినవి. ఏడు లక్షల మంది పూనా పౌరులు ఒకటిరెండు రోజులు మృత్యుముఖంలో కాలం గడపవలసివచ్చింది.

పూనా ఈనాటికి మామూలు పరిస్థితులకు రాలేదు. నీటి సరఫరా గడ్డు సమస్యగా వున్నది. నగరంలో దిబ్బలుగా పేరుకపోయిన చెత్తచెదారం పౌరుల ఆరోగ్యానికి ప్రమాదకరంగా వున్నది. వేలకొలదిజనం తిండి, నీడ లేక అల్లాడుతున్నారు. వారి పునరావాసం మరొక సంక్లిష్టసమస్య. నష్టం విషయంచూస్తే – అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి మించిన భారమైనది. గండ్లుపడిన డ్యాములకే ఏడెనిమిది కోట్లు కావాలట. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రజలకు కలిగిన నష్టాన్ని లెక్కవేస్తే ఈకోట్ల సంఖ్య ఎంతవరకు పెరుగుతుందో చెప్పలేము. ఆస్తి నష్టమేగాదు, జననష్టంగూడా సామాన్యంగాదు – లెక్కకు వచ్చినవారు, రానివారు దాదాపు 80 మంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ అత్యంత శ్రద్ధాసక్తులతో సహాయకృషికి గడంగారు. అధికారులు కొంత జాగ్రత్త వహించివుంటే పూనానగరాన్ని ఇంత విపరీతనష్టానికి గురికాకుండా కాపాడబడి వుండవచ్చునని అంటారు. దానికి విచారణ జరుపగలమని, ఎవరివల్ల-కడకుతనవల్లనైనాసరే-అలక్ష్యం జరిగివుంటే వారు కఠినచర్యకు పాత్రులవుతారని శ్రీ చవాన్ ప్రకటించారు. పూనా ఈ కనివిని ఎరుగనినష్టాన్నుండి త్వరలో కోలుకొనడం సాధ్యంగాదు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు, బొంబయి కోటీశ్వరులు, వీరి సహాయానికి వెనుకముందులు చూడకుండ నిలబడడం ధర్మం.

ఏటా నూరుకోట్లు జాతీయాదాయాన్ని నష్టపరచే యీవరదలు, వెల్లువలు దేశాభివృద్ధికి ప్రణాళికకు తీరని సమస్య. వరదల నివారణకు యిప్పటికి 65 కోట్లు ఖర్చు అయినవి; మూడవ ప్రణాళికలో మరొక 80 కోట్లు వ్యయం కాబోతున్నది. ఈఏటి నష్టాల దృష్ట్యా వరద నివారణ కార్యక్రమాలను పెంచుటనుగూర్చి, జరుగుతున్న నిర్మాణాలను యిలాంటి విపత్తులకు తట్టుకోగలవిధంగా రూపొందించడాన్నిగూర్చి ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించి చర్యలు తీసుకోవలసి వున్నది.

— —

వార్తలు-వ్యాఖ్యలు

సంజీవయ్య ఉత్తరువు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు మే నెలలో జారీచేసిన కమ్యూనల్ జి.ఓ. అమలు జరుగకుండ నిలపబడినట్లు అధికారవార్త. ఈ నిలుపుదల ప్రధాని శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రికి వ్రాసిన వుత్తరంపై జరిగినట్లు వెనుకబడిజాతుల కాంగ్రెసువారినుండి విన్పిస్తున్నది. కారణం ఎవరైనా, ఏదైనా ఫలితంమాత్రం ఒక్కటే.

ఈ జి. ఓ కు రెండువిధాలైన వ్యతిరేకతలున్నవి. దానిని జారీచేయడంలో శ్రీ సంజీవయ్య అనుసరించిన అనుచితవిధానం, చూపిన తొందరపాటు ఒకటి. రెండవది, దేశం మత కుల భాషా రాష్ట్ర సంకుచిత తత్వాలనుండి బయటపడాలని కాంగ్రెస్ ప్రబోధం తీవ్రతరంగా జరుగుతున్న సమయంలో, కేవలం కుల ప్రాతిపదికమీద యీ విధమైన వుత్తరువులు జారీకావడం తగునా అనేది వివాదాంశం.

హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి విద్యావకాశాలు ఎంతగానైనా కల్పించవచ్చు. ఆర్థికంగా, సాంఘికంగా వారి అభివృద్ధికి ఎంతగానైనా వ్యయంచేయవచ్చు. ఉద్యోగాలలో కొంతవరకు ప్రత్యేకాభిమానాన్ని చూపెట్టవచ్చు. కాని కులంముందు, ప్రతిభ ప్రజ్ఞ దిగదుడుపు గావడం సహించరానిది; సమర్థించరానిది. అది దేశానికి, సంఘానికికూడ తీరని అపకారిగా పరిణమించగలదు. మంత్రివర్గం ఎరుకలేకుండ, శాసనసభ ఆమోదంలేకుండ జారీ అయిన యీ వుత్తరువు ఎవరి ప్రమేయంతో అమలు జరుగకుండా నిలచినా, అది అభినందనీయమే.

ఉస్మానియా సమ్మె

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు 11 తేదీనుండి సమ్మె చేస్తున్నారు. కళాశాలల విద్యార్థులతో హైస్కూళ్ల విద్యార్థులు చేరారు. అగ్నికి వాయువు తోడైనట్లయినది. పెంచబడిన జీతాలకు వ్యతిరేకంగా యీ సమ్మె సాగుతున్నది. ప్రభుత్వం విశ్వవిద్యాలయానికిచ్చే గ్రాంటు పెంచితే, జీతాల పెంపకాన్ని విరమించుకుంటామంటాడు వైస్ ఛాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి. ముఖ్యమంత్రి జోక్యం కల్గించుకున్నారు. విద్యామంత్రితో సంప్రదించి సర్దుబాటుచేయమని సలహా యిచ్చారు. విద్యామంత్రి—వైస్ ఛాన్సలర్ సంభాషణలు పూర్తికాలేదు.

యూనివర్సిటీ అధికారి వివరించినదానిని బట్టి ఆంధ్రలోని తక్కిన రెండు విశ్వవిద్యాలయాలకంటె ఉస్మానియాలోనే జీతాలు తక్కువగా కనుపిస్తాయి. ఎక్కువను తక్కువ చేస్తే ఆక్షేపణలేదుగాని, తక్కువను ఎక్కువ చేస్తే చిక్కులొచ్చేవోలివి. తిండి, గుడ్డ, నీడ, విద్య, వైద్యం—యీ కనీస అవసర విషయాల్లో సోషలిస్టు సరళి సమాజ పద్ధతిలో సౌకర్యాలు అధికం కావలెగాని, వున్న సౌకర్యాలు సన్నము కావడం పురోభివృద్ధి గాకుండ, తిరోగమనాన్ని సూచిస్తుందిగదా! ఉస్మానియాధికారులు, ప్రభుత్వం యూనివర్సిటీలోటును మరొకవిధంగా పూడ్చే మార్గాన్ని అన్వేషించి, 20 వేల విద్యార్థుల ఆందోళన అంతమగుటకు తోడ్పడమీయడం— ఉత్తరదేశపు యూనివర్సిటీల అనుభవం దృష్ట్యా—విజ్ఞతగా వుంటుంది.

విద్యుత్ పరిశ్రమ

చెకొస్లొవేకియా సహాయంతో నిర్మింపదలచిన రెండు భారీపరిశ్రమలకు — 23 కోట్ల పెట్టుబడి అవసరమైన భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి హైదరాబాదు సమీపంలోని రామచంద్రపురం; 12 కోట్లు వ్యయంకాగల బాయిలర్ ఫ్యాక్టరీకి మద్రాసురాష్ట్రంలోని తిరువరంబూర్ తగిన ప్రదేశాలని సాంకేతిక సలహాసంఘం సిఫారసు చేసింది. కేంద్రప్రభుత్వం ఆమోదిస్తే యివి అమలుజరుగుతవి.

దేశంలో నెలకొల్పదలచిన రెండు భారీ విద్యుత్పరిశ్రమలలో ఒకటి ఉత్తరభారతదేశంలో, రెండవది దక్షిణాదిన నెలకొల్పదలచారు. దక్షిణాదిన ఏరాష్ట్రంలో అనే నిర్ణయానికి కేంద్రప్రభుత్వం రాలేకున్నది. ఆంధ్రప్రభుత్వం దీనికొరకు చాలకాలంగా ప్రయత్నిస్తున్నది. కేరళ తనకు కావాలంటున్నది. సందిగ్ధంలోవుంది సమస్య. ఈ సందిగ్ధత యింకా తొలగలేదని హైదరాబాదులో కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారి మాటలవల్ల స్పష్టమవుతున్నది. పారిశ్రామికంగా ఆంధ్రదేశం వెనుకబడినంతగా ఏరాష్ట్రమూ వెనుకబడలేదు. ఇప్పటికి రెండు ప్రణాళికలలో ఒక్క పెద్దపరిశ్రమకూడా స్థాపింపబడలేదు. మూడవ ప్రణాళికలోనైనా ఒక్కదానికి నోచుకోనగూడదా? కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మీద సవతితల్లి ప్రేమను గాకుండ, హృదయపూర్వకమైన ఆదరణతో ఈ పరిశ్రమను కేటాయించవలసిందిగా కోరుతున్నాము. కేంద్రంలోని ఆంధ్రనాయకులు, రాష్ట్రంలోని పెద్దలు యీవిషయంలో తగిన శ్రద్ధతో దీనిని సాధించగలరని ఆశిస్తాము.

— —

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

పశ్చిమ బెర్లిన్ సమస్య-

రష్యానియంత ధోరణి
పశ్చిమ రాజ్యాల వైఖరి

బెర్లిన్ ‘యుద్ధం’ అనే లోకనాటకం సుఖాంతం కావడానికి ఒక దారిని ఉభయ పక్షాలు వెదుకుతున్నవి. వారూ–వీరూ ప్రకటించిన అభిప్రాయాలనుబట్టి పరిష్కారానికి ఒక మార్గం కన్పిస్తున్నది. ఇద్దరికీ సమ్మతి కుదిరితే, తాత్కాలికంగా నైనా ఈ గొడవ తేలిపోవచ్చును. తాత్కాలికంగా అని ఎందుకన్నామంటే, మొత్తం జర్మనీ సమస్య పరిష్కారమైతేగాని బెర్లిన్ భద్రమైన భవితవ్యం నిశ్చయంకాదని పాశ్చాత్య రాజ్యముఖ్యుల నమ్మకం. మొత్తం జర్మనీసమస్య పరిష్కారం కావడానికి ప్రథమంలో ‘ఎర్రటి’ తూర్పు వారూ, ‘తెల్లటి’ పడమటివారూ కలసి మాట్లాడుకోవలెనని రష్యాప్రముఖుని పట్టుదల. ఈ తర్జన–భర్జన చివరికెట్లా పరిణమించినా, పశ్చిమ బెర్లిన్ స్థావరం విషయమై ఉభయులకు ఒక విధమైన ఒప్పందం కుదిరితే, ఆ పిమ్మట నడిచే కథలో ఇంత ఉద్రిక్తత వుండదని విజ్ఞుల విశ్వాసం.

ఇంతకూ ప. బెర్లిన్ యొక్క భద్రస్థావరం గురించి కామ్రేడ్ కృశ్చేవ్ సూచన ఎట్టిది? జులై 8 తేదిన మాస్కో ప్రభుత్వ భవనంలో రష్యన్ మిలిటరీ పట్టభద్రులకు జరిగిన సత్కారసభలో ఆయన గావించిన సుదీర్ఘోపన్యాసంలో ప. బెర్లిన్‌నగరాన్ని గూర్చి ఆయన ఇట్లనెను: ‘జర్మనీతో పోరాడిన దేశములన్నిటికీ తృప్తిని కలిగిస్తూ ప. బెర్లిన్ వాసుల స్థిరమైన జీవనవిధానాన్ని భంగము చేయనిరీతిగా మనం సమస్యను పరిష్కరించుకోలేమా? పరిష్కరించుకోగలమని నా తలంపు. మనవైపునుంచి ఇదిగో నా ప్రతిపాదన. ప. బెర్లిన్ ‘ఆజాద్‌నగర్’ కాగలదు. దానికి ఈ స్థావరాన్ని గ్యారంటీ చేయడానికి నాలుగు అగ్రరాజ్యాలు (రష్యా, అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్) లేక తటస్థరాజ్యాలు లేక ఐ. రా. స. పూనుకోగలవు.’

అదే ఆఖరుమాటఅని రష్యా నియంత అనలేదు. అంతేగాక, ఆయన ఒకఅడుగు ముందుకువేసి ఇట్లనెను: ‘పాశ్చాత్య రాజ్యాలకు ఇంతకంటె మంచి ‘గ్యారంటీ’ మార్గం తోస్తే, దానిని వారు తెలియజేయవచ్చును. జర్మనీ శాంతిసంధిని చర్చించే సభలో వారు చేయగల ఇతర ప్రతిపాదనలతోబాటు దీనినీ చర్చించెదము. ప. బెర్లిన్ సమస్యను పరిష్కరించెదము.’

ఇంతేగాక, ఈ గొడవను తేల్చేటందుకు ఏవిధంగానూ ఎవ్వరినీ తొందరించలేదని కూడా ఆయన స్పష్టపరచెను.

ఇక ఎదటిపక్షం సంగతి విందాం. జులై 9 వ ‘ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ లండన్ కార్యాలయంనుంచి దీని విషయమై ఒక వృత్తాంతం ప్రకటించినది. దానిసారాంశం: ‘పాశ్చాత్య రాజ్యాలకు బెర్లిన్‌లోకి ప్రవేశం నిరాటంకంగావుండే వీలుకలిగే పక్షంలో బెర్లిన్ సమస్యాపరిష్కారానికి సమాధానపడడానికై అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, దేశాలు రష్యాతో సంప్రదింపులకు సిద్ధమైనవి. రష్యా అటువంటి గ్యారంటీఇస్తే, తూర్పు జర్మనీతో రష్యా ప్రత్యేకంగా ఒప్పందం చేసుకున్నా సరే లేక ఇప్పటిపరిస్థితికి రష్యా కట్టుబడివున్నా సరే ఈ దేశాలకు బాధ లేదు. ఆ ఒప్పందం జరిగితే, తన అధికారాలను కొన్నిటిని రష్యా తూర్పుజర్మనీకిచ్చునని ఈ దేశాలు అనుకుంటవి. అక్కడ చిక్కేమైనా (తూర్పు జర్మనీ పోకిరితనంవల్ల అని అర్థం.–లో.సం.) కలిగితే దానిని గమనించవలసిన బాధ్యత రష్యాపైనే వున్నదని ఈ దేశాల వాదం.’

మరి, కృశ్చేవ్ నిర్వచనమైన ఆజాద్ నగరియంలో ప. బెర్లిన్ నగరానికి పాశ్చాత్యుల ప్రవేశానికి వీలుంటుందనే భావించవలెనా? ఇంతేగాక, మొత్తం జర్మనీసమస్య తేల్చివేసే శాంతి సదస్సునకు పాశ్చాత్యులు హాజరుగాకున్నా, విడిగా ప. బెర్లిన్ గొడవనుమాత్రం తేల్చివేయడానికి రష్యా నియంత అంగీకరించగలడా?

అందలి వృత్తాంతంలో ఇంకా ఇట్లున్నది: ‘పోలండ్‌సీమకు తూర్పుజర్మనీకి సరిహద్దుగల ఓడర్–నీస్సీ నదుల భాగాన్ని బలప్రయోగంచేసి ఎన్నటికైనా పశ్చిమజర్మనీలో కలుపుకుంటామనే ప. జర్మనీ పట్టుదలను సడలించుకోవలెనని కెన్నడీ ప్రభుత్వపు సభ్యులు కొందరనుకుంటారని వాషింగ్‌టన్ నగరంనుంచి ఒకవార్త వచ్చింది. రష్యా ప. బెర్లిన్‌లోకి పాశ్చాత్యులను రానిచ్చే గ్యారంటీ ఇచ్చేట్లయితే, ఈ సడలింపును ప్రకటించడానికి ప్రెసిడెంట్ కెన్నడీ సిద్ధంగా వున్నాడు.’

అందులో ఇంకా ఇట్లావున్నది: ‘బెర్లిన్ గొడవమీద ప్రథమంలో కలిగినభీతి క్రమంగా నివారణచేయబడుతున్నది. తూర్పు జర్మనీతో రష్యా ఒప్పందం చేసుకున్నంతమాత్రాన తన మిలిటరీ శక్తులను రష్యాపైకి సన్నాహం చేసెదనని తానెప్పుడూ అనలేదని ప్రెసిడెంట్ కెన్నడీ అభయమిస్తున్నారు. ప. బెర్లిన్‌లోకి పాశ్చాత్య ప్రవేశాన్ని అడ్డగించకపోతే ‘శక్తి ప్రదర్శనము’ అవసరంలేదు. దీనిని తెలియజేస్తూ ఒక ‘పత్రిక’ పాశ్చాత్య దేశాలవైపునుంచి మాస్కోకు పంపబడుతున్నది. బెర్లిన్ రక్షణకై పటాలములక్కడికి చేరగలవనేమాట అందులో వుండదు. ఇది

—కొరవ 11-వ పేజీలో.

ఈవారంలో మనదేశం

కాశ్మీర్ రక్షణసమస్య

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అమెరికా యాత్రవల్ల, యిండియా పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడడానికిబదులు మరింత విషమించేట్లున్నవి. పాకిస్తాన్‌కు అమెరికా ఆర్థిక సహాయం చేయదలిస్తే భారత ప్రజలు సంతోషిస్తారు కాని సైనిక సహాయం మాత్రం అంగీకరించలేరు. అది యిండియా, ఆఫ్ఘనిస్తానమీద ప్రయోగింపబడదనే హామీని అమెరికా యివ్వనంతకాలం అమెరికా సైనిక సహాయాన్ని భారత ప్రజలు వాంఛించలేరు. పాకిస్తాన్ తన భద్రతను కాపాడుకొనడం కోసం సైనిక సహాయం అందజేయబడుతున్నట్లు (వెందట కమ్యూనిజం దురాక్రమణనిరోధానికి యీ సహాయం ఉద్దేశించబడింది) అయూబ్–కెన్నడీ సంయుక్త ప్రకటనలో ఉదహరించబడడంవల్ల, ప్రస్తుతం కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ అవలంభిస్తున్న వైఖరి దృష్ట్యా, ఈ సైనిక సహాయం, యిండియాకు వ్యతిరేకంగా ఉపయోగించబడగలదనేది స్పష్టమైంది.

పాకిస్తాన్‌కు అనుకూలంగా కాశ్మీర సమస్య పరిష్కారంగాకపోతే భారత్‌తో యుద్ధానికి తలపడవలసి వస్తుందనికూడ అయూబ్‌ఖాన్ బెదరిస్తున్నారు. అంతేకాదు. యిటీవల కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణిని దాటడానికి పాకిస్తాన్ దళాలు అనేకసార్లు ప్రయత్నించారు. గతనెల మే, జూన్ నెలల్లో యుద్ధవిరమణ శ్రేణిలో 34 సార్లు పాకిస్తాన్ దాడులుజరిపింది. ఈ దాడులలో పట్టుబడిన ఖైదీలందజేసిన సమాచారాన్నిబట్టి ఆజాద్ కాశ్మీరులో, పాకిస్తాన్ సైనికాధికారుల యాజమాన్యాన, అయిదు కేంద్రాలలో గెరిల్లాలకు శిక్షణ యివ్వబడుతున్నట్లుగూడ వెల్లడైనది. అందువల్ల కాశ్మీర్‌పై పాకిస్తాన్ దుష్ట పన్నాగం గురించి ద్విధాభిప్రాయం వుండబోదు.

కాశ్మీరుపై దుస్సాహసానికి తెరవెనుక పాకిస్తాన్ ప్రయత్నాలు కొనసాగిస్తూనే, కాశ్మీర్ విషయంలో అమెరికా యెక్కువ శ్రద్ధవహించాలని, నెహరూపై ఒత్తిడి తేవాలని కెన్నడీని అయూబ్ కోరినట్లు తెలుస్తున్నది. కాశ్మీరు విషయంలో ఇండియా–పాకిస్తాన్ తగాదాలో భద్రతాసమితి తీర్మానానికి అమెరికా బద్ధురాలైవున్న విషయం కెన్నడీకి తెలుసును. అందువల్ల వారిపూరిలోకి దిగరనీ, ఇండియా మిత్రత్వాన్ని కోల్పోరని ఆశిస్తాము.

ఒకవేళ కాశ్మీరుపై పాకిస్తాన్ దుస్సాహసానికి ఒడిగట్టితే, ఎదురుదెబ్బ తీయడానికి ఇండియా సన్నద్ధంగా వుండాలి. ప్రధాని శ్రీ నెహరూ, హోంశాఖామంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి గారల ప్రస్తుత కాశ్మీర్ పర్యటన అందుకు దోహదకారి కాగలదనే ఆశిస్తాము. ఏమైనా కాశ్మీరురక్షణ గురించి ఇండియాప్రభుత్వం జాగరూకత వహించడం అత్యంత ఆవశ్యకం.

గాల్‌బ్రెయిత్ రాయబారం

[illegible]

—కొరవ 12-వ పేజీలో.

పిల్లవాడు కనుపడలేదు

మా కుమారుడు, పేరు పెనుమల్లి నారాయణరెడ్డి (నారయ్య) సుమారు వారంరోజుల నుండి యింటికి రావడంలేదు. యల్లాయపాలెం - గండవరంలో వున్నట్లువిని అచ్చటకు పోగా అచ్చటనుండి మరల పోయినట్లు వింటున్నాము. 12 సం॥ల వయస్సు, ఎర్రగా వుంటాడు, క్రాపుతల, కాకినిక్కరు, సాదా బ్లూ చొక్కా వేసికొనివున్నాడు. 5-వక్లాసు వరకు చదువుకున్నాడు. యెవరికైనా కనపించిన దయచేసి తెలుపండి. రూ. 25/- లు బహుమతిగా యివ్వగలము.

—పెనుమల్లి రమణారెడ్డి,
పెదపుత్తేడు (పోస్టు)
కోవూరు తా॥ నెల్లూరుజిల్లా.

లైటింగు సామానులకు
టెండరు నోటీసు

దొనకొండ - R. S. పంచాయతీకి కావలసిన లైటింగు సామానులు సప్లయి చేయుటకుగాను, సదరు పంచాయతీ ప్రెసిడెంటుగారిచే 4-8-1961 తేదిన సాయంకాలం 4 గంటల వరకు టెండర్లు తీసుకొనబడును. వివరములు: ఆఫీసునుండి పొందవచ్చును.

—పి. మహబూబ్‌ఖాన్ - ప్రెసిడెంటు.
గ్రామపంచాయతీ, దొనకొండ, R. S.
నెల్లూరుజిల్లా.

తణుకు డి॥ ము॥ కోర్టులో

O. S. 173 of 54, E. P. 185 of 59.

తేలంగిలోని శ్రీ కాలకేశ్వర మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము ... —వాది.
గరగ పెద్దిరాజు ... —ప్రతివాది.

వాదితరపు అడ్వరుటైజుమెంటు:.

యీ నెంబరు డిక్రీబాకీ గాను ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారియెదుట 31-7-61 తేది పగలు 11 గం॥ లగాయతు సా. 5 గం॥ వరకు వేలము వేయబడును. పాడుకొనువారు షరతులు తెల్సుకొని పాడుకోవలెను. O. S. 164/56 డిక్రీ బాకీ వహించవలెను. సర్కారుపాట రూ. 1000/- లు అయియున్నది.

— షెడ్యూలు —

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తా॥ అత్తిలి సబు డి. లోని తేలంగిగ్రామం తా॥ ప్రతివాది సంపూర్ణ స్వాధీన భుక్తములోగల R. S. నెం 336/2 రు య 1-79 ట్లులో పడమర య 0-85 ట్లుకు హద్దులు:- [తూ] కొడమంచిలి సుబ్రహ్మణ్యం గారి భూమి [ద] చంద్రమ్మ గారి భూమి [ప] అల్లూరి అప్పలరాజు గారి భూమి [ఉ] పుంత. యీ హద్దుల మధ్య య 0-85 సెంట్లు భూమి, నానాఫల వృక్షములు సహా.

—కె. సూర్యనారాయణరాజు—అడ్వకేటు

నెల్లూరు సబుజడ్జివారి కోర్టులో

O. S. 20 of 43. E. P. of 61.

వేమసాని ఆదెప్ప నాయుడు వగైరాలు
—D. H. R - పిటీషనర్లు.
(2) వేమసాని పాపానాయుడు
—రెస్పాండెంటు - J. D.

పై దావాలో పిటీషనర్లు (6, 7 ప్రతివాదులు) వాదులమీద పొందిన ఫైనల్ డిక్రీని బట్టి, భూముల స్వాధీనముకు నైరంగా పెట్టుకొనుటకు అమలు పిటీషన్ దాఖలు చేయగా 2-వ వాది (J. D.)కి నోటీసు నిమిత్తం 27-7-61 తేదికి వాయిదా వేయబడియున్నది. కాబట్టి సదరు తేది పగలు 11 గం॥కు 2-వవాది తన ఆక్షేపణలు పై కోర్టులోహాజరై తెల్పుకోవలెను.

—వి. సంజీవయ్య - పి. ప్లీ. వకీలు.

బందరు డి. ము. కోర్టులో

O. S 123 of 57. E. P. 120 of 60.

పోపూరి కుటుంబరావు —వాది.

మంగళ పోతురాజు వగైరా—ప్రతివాదులు.

ప్రతివాదులు తా॥ యీ దిగువ షెడ్యూలు ఆస్తులు స్థిరాస్థిని పై పేరు డిక్రీ క్రింద ను 21-8-61 తేదీ పగలు 10 గం॥ లగాయతు పై కోర్టువారివలన యేలము వేయబడును.

— ఆస్తి షెడ్యూలు —

కృష్ణా డి. బందరు సబురిజిస్ట్రారువారి యిలాకా గద్దెపరం గ్రామంలో యున్నటువంటిన్ని ప్రతివాదులు స్వాధీన హక్కు భుక్తములలో యున్నటువంటిన్ని యీ వాదికి తనఖాయుండి, తనఖా డిక్రీ క్రింద యేలము వేయవలసిన ఆస్తివివరము:- రీ సర్వే నె 17 కు, యె 9-66 ట్లలో దక్షిణదిశ యె 1-67 ట్లుకు హద్దులు:- [తూ] ఉయ్యూరు జమీందారీ భూమి [ద] నిమ్మలకుంట కుటుంబరావుగారి వల్ల ప్రతివాదులు క్రయం చేసుకొని స్వాధీన కంట్రాక్టు పొందిన భూమి [ప] ప్రతివాదులు తా॥ భూమి [ఉ] వక్కా గంటయ్య భూమి. యీ హద్దుల మధ్య యె 1-67 ట్లు భూమి. ఖరీదు రూ. 700/- లు.

E. C. దాఖలా 1-వ అయిటం ప్రతివాద్ల హక్కు ను తెలియచేయునది అయియున్నది. E. C. దాఖలా 2-వ అయిటం:- యీ దావా తనఖా పత్రము అయియున్నది. గాన E. C. దాఖలా లో బడవలసిన అన్యాక్రాంతములు లేవు. సర్కారు పాట రూ. 1000/- లు.

— గూడ కుటుంబరామప్రసాదరావు, వాది అడ్వకేటు.

కావలి సబుజడ్జి కోర్టులో

S. C. 73 of 58. E. P. 19 of 61.

అంబటి రామయ్య ... —వాది.

కడియం లక్ష్మయ్య వగైరా —ప్రతివాద్లు.

యీ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాది తా॥ స్థిరాస్థి 21-8-61 తేది పై కోర్టులో పగలు 10 గంటల నుండి బహిరంగముగా యేలము వేయబడును.

— షెడ్యూలు —

(2) కావలి స. రి. లో చేరిన కలిగిరి గ్రామములో 2-వ ప్రతివాదికి హక్కుగల నె 263 కు పట్టా సర్వే నె 682/1 కు యె 0-79 ట్లు శిస్తు రూ. 4-11-0 లు గల మాగాణిలో యె 0-56 సెంట్లకు హద్దులు:- [తూ] కోదూరు వెంగయ్య భూమి [ద] పుల్లా బసవయ్య భూమి కొంతవరకు, కాకేటి బ్రహ్మయ్యభూమి [ప] కాకేటి బ్రహ్మయ్యభూమి [ఉ] గొబ్బిళ్ళ పెంచలయ్య భూమి, కంటకాల్వ. యీలోని యె 0-56 ట్లు. సర్కారుపాట రూ. 1000/- లు

(3) నె 422 కు పట్టా సర్వే నె 867/1 కు యె 3-42 ట్లు శిస్తు రూ. 2-9-0 లు మెట్ట సర్కారుపాట రూ. 350/- లు.

—టి. రామమూర్తి - వాదిఅడ్వకేటు.

కాళహస్తి డి. ము. కోర్టులో

S. C. No. 38 of 1961.

గారాబత్తిన చెంచయ్యశెట్టి —వాది.

ఆవల వెంకటయ్యనాయుడు —ప్రతివాది.

పై కనిన దావా దాఖలా ప్రతివాదిఅయిన దేశయ్యనాయుడి కుమారుడు ఆవల వెంకటయ్యనాయుడు తెలాకొట్టుగ్రామం, కాళహస్తి తాలూకాపైన పై కనినవాది రూ. 178-26 న. పై. దావా దాఖలు చేసియున్నాడు. గనుక సదరు ప్రతివాది 31-7-61 తేది పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలున్నయెడల తెలుపుకోవలెను.

—ఏ. ధర్మారావు - అడ్వకేటు.

ఎలక్షన్ సన్నాహాలు

★ పాతనియోజక వర్గాలను వదలిపెట్టరాదు

★ శ్రీ రంగా ప్రతిపాదనలు-తెన్నేటి ప్రతిసూచనలు

★ ఆంధ్రకాంగ్రెస్ ఎన్నికల నిధి, అధ్యక్షుని విజ్ఞప్తి

ఫిబ్రవరి ఆఖరులో జనరల్ ఎన్నికలు

జనరల్ ఎన్నికల తేదీల తుదినిర్ణయం ఈ నెలాఖరులోగా జరుగనున్నదనీ, ఎన్నికల తేదీల గురించి తుదినిర్ణయం చేసేలోగా వివిధ రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకోవలసివుందనీ, కాని ఫిబ్రవరి ఆఖరు వారంలో యీ ఎన్నికలను జరపాలన్నదే కేంద్ర ఎన్నికలకమిషన్ అభిప్రాయమని ఎన్నికల ఛీఫ్‌కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం ప్రకటించారు. నూతనంగా ఏర్పడే శాసనసభలనుండి రాజ్యసభకు ప్రతినిధులను యెన్నుకోవలసి వున్నందున క్రొత్త శాసనసభలన్నీ ఏప్రిల్ లోగానే యేర్పడివుండాలనీ, అందుకు ఫిబ్రవరి ఆఖరువారంలో ఎన్నికలు జరుపడమే సౌకర్యంగా వుంటుందన్నారు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘ నిర్ణయాలు

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక వివరాలను పరిశీలించే నిమిత్తం దీనికి సంబంధించిన ఉపసంఘం ఆగష్టు ఒకటవ తేదీన ఢిల్లీలో సమావేశమౌతుంది.

అల్పసంఖ్యాకుల విషయంలో అభ్యర్థుల అర్హతలనుబట్టి వారికి తగినంత ప్రాతినిధ్యం యివ్వటం కాంగ్రెస్ విధానమనీ, స్త్రీలకు కూడ తగినంత ప్రాతినిధ్యమిచ్చేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ అధ్యక్షులన్నారు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘం చేసిన కొన్ని ప్రధాన నిర్ణయాలను శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావిస్తూ ఎగువసభ సభ్యులుగావున్న మంత్రులు తరువాత జరిగే ఎన్నికలలో ముఖ్యముగా దిగువసభ స్థానానికి పోటీచేయాలని ఆదేశించివున్నారనీ, కాని కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకటిరెండు ప్రత్యేకసందర్భాలలో కేంద్ర ఎన్నికలసంఘం మినహాయింపు యివ్వవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు.

1962 ఎన్నికలలో పోటీచేసేటప్పుడు సభ్యులు తమ వెనుకటి నియోజకవర్గాలకే అంటిపెట్టుకొని వుండాలిగాని, ఒకనియోజకవర్గంనుంచి యింకొక నియోజకవర్గానికి మారరాదని కేంద్ర ఎన్నికలసంఘం నిర్ణయించిందనీ, ప్రతిసభ్యుడు తన నియోజకవర్గాన్ని శ్రద్ధగా అభివృద్ధిలోకి తీసుకొనిరావటానికి వీలుగా యీ నిబంధన చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ అధ్యక్షులు.

సోషలిస్టుల పోటీ

వచ్చే జనరల్ ఎన్నికలలో 150 లోక్‌సభస్థానాలకు, 1200 రాష్ట్ర శాసనసభల స్థానాలకు పోటీచేయాలని, హైదరాబాదులో సమావేశమైన సోషలిస్టు (లోహియా) పార్టీ జాతీయ కార్యవర్గం నిశ్చయించింది.

ఉత్తరప్రదేశ్ లో 350 అసెంబ్లీస్థానాలు, 50 లోక్‌సభ సీట్లు; మహారాష్ట్ర లో 30, మైసూర్ లో 35, ఆంధ్రలో 25 అసెంబ్లీ స్థానాలు పోటీచేస్తారట.

ఇతరపార్టీలచేత శాసనసభ టిక్కెట్ నిరాకరింపబడిన వ్యక్తులకు టిక్కెట్ యివ్వరాదని సోషలిస్టు పార్టీ చేసిన నిర్ణయం హర్షించదగింది.

ఆచార్య రంగా ప్రతిపాదన

ఈసారి జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించడానికి కాంగ్రెసేతర ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఐక్యసంఘటనగా ఏర్పడాలని అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్యరంగాగారు సూచించారు. ఎన్నికలలో ఐక్యసంఘటన అనగానే వివిధ పార్టీలు తమ సిద్ధాంతాలను, రాజకీయ కార్యక్రమాలను వదలుకోనవసరంలేదనీ, ఆయానియోజకవర్గాలలో ఆయా పార్టీలు గెలుపొందగల అవకాశాలనుబట్టి ఆయాపార్టీల అభ్యర్థులను నిర్ణయించుకోవడానికి మాత్రమే-అంటే సర్దుబాట్లు చేసుకోవాలని ఆచార్యరంగాగారు ప్రతిపాదన చేశారు.



ఎన్నికలనుండి స్వచ్ఛందంగా దూరమవుతున్న ఆదర్శకాంగ్రెస్‌వాది, ఆంధ్రమంత్రి శ్రీ మందుముల నరసింగరావు.

తెన్నేటి ప్రత్యామ్నాయ సూచనలు

ఆచార్య రంగా ప్రతిపాదనలకు ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రత్యామ్నాయ సూచనలు చేశారు.

—తరువాయి 10-వ పేజీలో.

నెల్లూరు

ఎలక్షన్ ముచ్చట్లు

* శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి పోటీజేస్తారా?

* శ్రీ ఏ. సి. నెల్లూరుసీటుకు విడాకులిస్తారా?

* కోవూరుకు పెళ్లకూరువారి ప్రయత్నం?

* కనిగిరికి శ్రీ సానికొమ్ము మాలకొండారెడ్డి?

జిల్లాలో ఎన్నికల సంరంభం ప్రారంభమైంది. కేంద్రమంత్రి డాక్టరు శ్రీ గోపాలరెడ్డిగారు యిప్పటికే ఒకపర్యాయం జిల్లాఅంతా సంచరించి వాతావరణం పరిశీలించారు. తిరుగా యీ వారంలో పర్యటించబోతున్నారు. కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య యీ ప్రాంతంలో సంచరించి పోయారు. స్వతంత్రపార్టీ వారి అలికిడి ఇంకా ఎక్కడాలేదు. శ్రీ రామచంద్రారెడ్డిగారు జపాన్ నుండి వచ్చినతర్వాత, కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరిగినతర్వాత, వారినిబట్టి పరిఅభ్యర్థుల నిర్ణయం వుండేట్లున్నది.

ఓడిపోయిన స్థానాలు

గతపర్యాయం కోల్పోయిన పొదిలి, కనిగిరి, కందుకూరుస్థానాల అభ్యర్థుల నిర్ణయం ఈ 17 తేది జరిగిపోయివుంటుంది. వివరాలు యిది వ్రాసేసమయానికి అందలేదు.

పొదిలికి శ్రీ కాటూరు నారాయణస్వామి వుండవచ్చు. ఐక్యకాంగ్రెస్ అభ్యర్థిగా గతపర్యాయంపోటీచేసి ఓడిపోయి, కాంగ్రెస్‌నే అంటిపెట్టుకొనివున్నాడు కాబట్టి వీరికే అవకాశాలు హెచ్చు. శ్రీ ఏ. సి. దృష్టికూడా వీరిమీదనే వుంటుంది. కమ్యూనిస్టుఅభ్యర్థిగా శ్రీ కాశిరెడ్డి ఖాయం. ఇచ్చట స్వతంత్ర అభ్యర్థి వుండబోవచ్చు.


కనిగిరికి శ్రీ జి. సీతారామయ్యగారిచేత తాత్కాలికంగా దరఖాస్తు చేయించారేగాని, చివరకు అభ్యర్థిగా వారుండరనుకుంటాము. కోరుగలిగిన శ్రీ సానికొమ్ము మాలకొండారెడ్డికి ఏ. సి. గారి ఆహ్వానం పోయినట్లుంది. అయితే వారు హైదరాబాదును వదలివస్తారా లేదా అనేది తేలలేదు. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ యల్లమందారెడ్డి వుండదని, వారు మార్కాపురం పార్లమెంటు స్థానానికి పోతారని ఒకవదంతి వ్యాపించింది. కాని, ఆ నియోజకవర్గంలో పార్టీ బలహీనత దృష్ట్యా శ్రీ యల్లమందారెడ్డే అభ్యర్థిగా వుంటారంటున్నారు. స్వతంత్రులకు పోటీ చేయాలని వుందిగాని మనిషి దొరికినట్లులేదు.

కందుకూరుకు శ్రీ చెంచురామానాయుడు గారిచేత [illegible] చేయించారు. కాని తన నియోజకవర్గాన్ని వదలుకొని, యిక్కడ పోటీచేయడం వీరికి సమ్మతమగునా అనేది మాకు సందేహం. చెంచురామానాయుడుగారు కావ్యుడు జిల్లాకాంగ్రెస్‌వారి కూటమి ప్రకారం కూడా వ్యక్తీయ బత్తెం పెనుమాల్లనాయుడు గారి వారసుడున్నాడు. ఇచ్చట స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ [illegible] కొండయ్యచౌదరి గారేది. తెలిసిన విషయమే.

పార్లమెంటు స్థానాలు

కావలి పార్లమెంటుసీటుకు డాక్టరు బెజ

—తరువాయి 8-వ పేజీలో.



కనిగిరిగ్రామాలలో కలరా

పెదచెర్లోపల్లె ప్రాంతంలో ఇరువురు మరణం

కనిగిరితాలూకా పెదచెర్లోపల్లి మజరా కమ్మవారిపల్లె దాని పరిసర గ్రామాలైన పెద అలవలపాడు, వాగుపల్లె గ్రామాలలో కలరా వ్యాపించి, యిప్పటికి ఇరువురు మరణించి నట్లు తెలుస్తున్నది. కలరా నివారణకు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా మండల కాంగ్రెస్ కమిటీ జిల్లా ఆరోగ్యశాఖాధికారులకు విజ్ఞప్తిచేస్తున్నది. —ఓ. వి.

కనిగిరి వార్తలు

హైస్కూలు విద్యార్థులసంఖ్య గత సంవత్సరం 700 అయితే, యీ సంవత్సరం 600 కు దిగజారింది. దీనివల్ల నలుగురు టీచర్లు పోయారు. ప్రవేశంకోరకు వచ్చిన విద్యార్థులు చాలమంది హెడ్మాష్టరుగారి అలోకం వల్ల యితరచోట్లకు వెళ్లుతున్నారు. కొందరు టీచర్లు 70, 80 మంది విద్యార్థులతో యిండ్ల వద్ద ఒక స్కూలు వలె నడుపుతున్నారు. ప్రయివేటు లేనిదే ప్యాసు కారనే అభిప్రాయం ఏర్పడింది. ఇదంతా హెడ్మాష్టరుకు తెలియకుండా జరుగుతున్నదని నమ్మలేము. దీనిని హెడ్మాష్టరు ఎందువల్లఅరికట్టడో తెలియదు. హెడ్మాష్టరంటే కల్లిదండ్రులలో సదభిప్రాయంలేదు. దీనిని పరిపత్తువారు గమనించడం అవసరం.

* * *

గత ఆదివారం శ్రీ దేవకి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం కమిటీకి 15 మంది సభ్యులు ఎన్నుకోబడినారు. ఈ సభ్యులు 15 తేది శ్రీ సిలిశెట్టి వెంచు సుబ్బయ్యగారి అధ్యక్షతన సమావేశమై శ్రీ గొంట్లా సత్యనారాయణగుప్తగారిని అధ్యక్షులుగా, శ్రీ చీమకుర్తి రంగయ్యగారిని ఉపాధ్యక్షులుగా, శ్రీ యేలూరు సంగయ్యగారిని కార్యదర్శిగా, శ్రీ బొగ్గరపు గురవయ్యగారిని సహాయ కార్యదర్శిగా, శ్రీ దేవకి వెంకటాద్రి మయ్యగారిని కోశాధికారిగా, శ్రీయుతులు నగరికంటి సుబ్బరాయుడు, కాకుమాని వెంకయ్య, విశ్వనాథుని రామసుబ్బయ్య, గుంటూరు వెంకటసుబ్బయ్య, గోనుగుంట కొండయ్య, కొంకేటి వెంకటేశ్వర్లు, చక్కా గురవయ్య, పైడిమర్రి కోటయ్య, వేమారంగయ్య, బొగ్గరపు బాలగురుస్వామి గార్లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

* * *

కనిగిరిలో దొంగలబాధ ఎక్కువైనది. 9 తేది రాత్రి మూడుచోట్ల దొంగతనాలు జరిగాయి. ఇంజనీరు గారింట్లో బంగారు గాజు, యింకోచోట బంగారు గొలుసు పోయినవి. మరొకచోట ఏమీనష్టంలేదు. మరునాడు ఒక యింటివద్ద చెట్టుమీద మస్తును దొంగలుండగా చూచి కేకలుపెట్టి, రాళ్ళురువ్వగా పారిపోయారు. 13 తేది శంకరంలోని మార్వాడి వ్యాపారి పీకమానేను గారింట్లో కాలుగు ట్రంకుపెట్టెలచోరీ జరిగింది. కాని వాటిలో వారుకునే సొమ్ములున్నందున పూరికపలసావేసి పోయ్యారు. ఈ దొంగతనాలవల్ల పౌరులలో భయాందోళనలు ఏర్పడివున్నవి. కనిగిరిని యీ దొంగలబీడనుండి కాపాడుటకు పోలీస్ శాఖ అవసర ప్రత్యేకచర్యలు జరుపాలని పౌరుల కోర్కె.

* * *

లోగడ ఒక యింటిలో జరిగిన వెండి లోటాల చోరీకి సంబంధించి, రావూరు అంకయ్య దొంగ వస్తువులతో పట్టుకోబడి, కనిగిరి సబ్ మేజిస్ట్రేటుగారిచే ఒకనెల శిక్ష విధించబడింది. —యా. వి.

నెల్లూరు పాతవిద్యార్థి ప్రతిభ!

వి. ఆర్. కాలేజి మాజీ లెక్చరరు శ్రీ యం. యస్. శ్రీరామయ్యంగార్‌గారి కుమారుడు శ్రీ యం. యస్. రాజాజీ ఎఫ్.ఎల్. క్లాసులో కళాశాలలో మొదటి వాడుగా వుత్తీర్ణుడు కావడమేగాక, బి. యల్. క్లాసులోగూడా ప్రప్రథముడుగా నెగ్గినాడని, ప్రథముడుగా వచ్చినవారిలో మద్రాసు లా కాలేజి కొన్ని దశాబ్దముల చరిత్రలో, యితను నాల్గవవాడని తెలుస్తున్నది. రాజాజీప్రతిభ నెల్లూరువారికి గర్వకారణం; విద్యార్థి లోకానికి ఆదర్శప్రాయం.

తాటిపర్తి స్కూలు

8 తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ సంవత్సరం హాజరయిన 7 గురు విద్యార్థులు వుత్తీర్ణులైనారు. గతసంవత్సరం 6 మందికి 6 మంది, అంతకుముందు 9 మందికి 7 గురు ప్యాసు అయ్యారు. ఈ ప్యాసయ్యే విద్యార్థులకు ఇంగ్లీషుతోసహా ఏ సబ్జక్టులోను 60 మార్కులకు తక్కువ లేకుండా రావడంగూడా ఒక విశేషం. ఈ మంచి ఫలితాలకు, స్కూలు అభివృద్ధికి హెడ్మాష్టరు శ్రీ యం. అబ్రహాం ప్రత్యేక శ్రద్ధాసక్తులే కారణం. వీరికి, వారి సహోపాధ్యాయులకు మా అభినందనలు. —కోపాల వెంకటసుబ్బారెడ్డి.

ఉప్పలపాడు పాఠశాల

ప్రాథమికోన్నత పాఠశాల ప్రారంభోత్సవం 1 తేది జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. మోసెస్ గారిచే జరుపబడింది. ఈ సభకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు అధ్యక్షతవహించారు. యస్.

—కొరవ 10-వ పేజీలో

నెల్లూరు జిల్లాలో క్రొత్త హైస్కూళ్లు, మిడిల్‌స్కూళ్లు

నెల్లూరుజిల్లాలో మూడు హైస్కూళ్లను, 21 మిడిల్ స్కూళ్ళను రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది.

ఇంకా రెండు బాలుర హైస్కూళ్ళను ఒక గరల్స్ స్కూలును; 14 మిడిల్ స్కూళ్ళను ప్రభుత్వ మంజూరు వుత్తరువులకోసం ఎదురుజూస్తున్నారు. ఇవికూడ త్వరలో మంజూరు కాబడగలవనే ఆశింపబడుతున్నది.

మంజూరైన హైస్కూళ్లు

1. బ్రాహ్మణక్రాక (కావలి తా॥), 2. వరిగుంటపాడు (ఉదయగిరి తా॥), 3. ముప్పవరం (కందుకూరు తా॥)

మంజూరు కాబడవలసివున్న హైస్కూళ్లు

1. అనంతసాగరం (ఆత్మకూరు తా॥), 2. గట్టుపల్లి చింతలపాలెం (కావలి తా॥) 3. బుచ్చిరెడ్డిపాలెం (4 నుండి 6 వ ఫారం వరకు)—గరల్సు హైస్కూలు.

మంజూరైన మిడిల్‌స్కూళ్లు

1. పెదచెర్లోపల్లి, 1. జరుగుమల్లి, 3. శాఖవరం (కందుకూరు తాలూకా); 4. శేవూరు, 5. బట్టేపాడు, 6. అనుమసముద్రంపేట, 7. వెంగంపల్లి (ఆత్మకూరు తా॥); 8. గునుపాడు, 9. బాలిరెడ్డిపాలెం (గూడూరు తా॥); 10. మల్లాం (సూళ్లూరుపేట తా॥); 11. దువ్వూరు 12. దగదర్తి (కోవూరు తా॥); 13. సిద్దనకొండూరు, 14. జలదంకి (కావలి తా॥); 15. మార్కెర్ల (దర్శి తా॥); 16. తోటపల్లిగూడూరు (నెల్లూరు తా॥) 16. రామాయపట్నం (కందుకూరు తా॥); 17. పొద్దికూరపాడు (దర్శి తాలూకా); 18. పిడూరుపాలెం (నెల్లూరు తా॥) 19. సౌత్ యిస్కపల్లి, 20. వావిళ్ళ, 21. వేమూరు (కోవూరు తా॥). వీటిలో చివరి ఆరు యింకా ప్రారంభంకాలేదు.

ప్రభుత్వ మంజూరుకై ఎదురు జూస్తున్న మిడిల్‌స్కూళ్లు

1. నిడిగల్లు, 2. మేనకూరు (వెంకటగిరి తా॥) 3. గొట్లపాడు (కావలి తా॥); 4. కేబాల, 5. సిద్దపురం, 6. ఈటుకూరు, 7. కొడవలూరు (కోవూరు తా॥); 8. పలుకూరు, 9. కామేపల్లి, 10 ఉల్లపాలెం, 11. పొన్నలూరు (కందుకూరు తా॥); 12 కలువాయి, 13. విరూరు, 14. తూర్పు కంభంపాడు (ఆత్మకూరు తా॥).

పై మిడిల్ స్కూళ్లకు డబ్బు డిపాజిట్ చేయబడివుంది. డబ్బు కట్టినవారికి ఆమోదం తెల్పకపోవడం కట్టనివారికి తెల్పడం శోచనీయం.

ఇతర జిల్లాలు

కృష్ణానదికి వరద

మద్రాసు, కేరళ రాష్ట్రాలలో కాశీరింది యితరనదులు శాంతముఖం పట్టుతుండగా, యీవారం కృష్ణానదికి వరదప్రమాదం సంభవించింది. మైసూరురాష్ట్రంలో కొన్నిచోట్ల కృష్ణానది, దాని ఉపనదులు భీమా, మలప్రభ, ఘటప్రభ, తుంగభద్రలలో వరద హెచ్చుచున్నందువల్ల, విజయవాడవద్దకూడ కృష్ణ వరద 18½ అడుగులకు పెరిగింది.

కృష్ణానదికి 1903లో వచ్చిన వరదే పెద్దది. అప్పుడు 23.5 అడుగులు వచ్చింది. ఆ తర్వాత 1949లోను, అంతకుముందు రెండుసార్లు 21.1 అడుగులు, 1956 లో 19.1 అడుగులు వరదవచ్చింది. వరిగట్లు పటిష్టంచేశారు. గనుక వాటికేటువంటి ప్రమాదంవాటిల్లదు.

కృష్ణానది వరదలవల్ల దిగువనకల్లపు ప్రాంతాలు మునిగిపోయాయి. కృష్ణఒడ్డున వున్న ఇబ్రహీంపట్నం, దావులూరు, కీసర పురం, కేతనకొండ, మూలపాడు, దాములూరు, మున్నలూరు, కోటికలపూడి, కొత్తపేట వగైరా గ్రామాలు; గాజుల్లంక, అవలవారిపాలెం, పోతర్లంక, బావ్వలపాలెం, అముదార్లంక, కిష్కింధపాలెం, తడికలపూడి, తిప్పలకట్ట, చింతమోటు, పెదలంక, పెదర్లంక గ్రామాలుకూడ వరదకు గురయ్యాయి. దివి తాలూకాలో 16 గ్రామాలునీటమునిగిపోయి, 12 వేలమంది నిర్వాసితులైనారట. ఇబ్రహీంపట్నంనుండి పరిటాలవరకు హైదరాబాదు వైపుకుపోయేరోడ్డు పుమారు ఐదుమైళ్ళు, మూడు నాల్గు అడుగుల నీటిలో మునిగిపోవడంతో రాకపోకలు ఆగిపోయాయి. ఎనిమిది లంకగ్రామాలలో రాకపోకలన్నీ బంద్ అయినాయి. ఇటీవల తోలకరిలో వేసిన మొక్కజొన్న, కూరగాయల తోటలన్నీ నీట మునిగిపోయి, 10 వేల ఎకరాల మెట్టపంటలు, పొగాకుపంట పూర్తిగా ధ్వంసమైనవి.

లాంచీలు పడవలు పి. డబ్లు. డి. శాఖవారు ఏర్పాటుచేసి నీటమునిగిన గ్రామాలనుండి ప్రజలను ఎత్తుప్రాంతాలకు చేరవేశారు. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీరాం కె. వేపా, ఎక్సిక్యూటివ్ యింజనీరు శ్రీ కె. వి. సుబ్బారావు ప్రభృతులు వరదముంపు ప్రాంతాలను చూచివచ్చారు. తిం. విపత్కాలనిధి కారంక్రిందవున్న నిధితో వరదబాధితులకు భోజన తదితర వసతులు కలుగజేశారు.

కృష్ణ నీటిమట్టం 18 తేదికి తగ్గుముఖం పట్టింది. పరిస్థితులకి వరదప్రమాదం తప్పిపోయినట్లే.

గుంటూరు వార్తలు

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో

—కొరవ 11-వ పేజీలో.



రామచంద్రపురం డి. ము. కోర్టులో

O. S. 231 of 60. E. P. 301 of 61.

పుత్స గాయుల అచ్చమ్మ — వాది D. H. R.

1. బోడా పత్యనారాయణమూర్తి, 2. యీ నరసు రామమూర్తి — ప్రతివాదులు J. D. S.

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తా॥ మండపేట సబ్ రి॥లో చేరిన తాపేశ్వరం గ్రామం తా॥ ప్రతివాదుల తా॥ షెడ్యూలు దాఖలా ఆస్తులు యీ స్థిరాస్తులు పబ్లిక్ వేలం పైకోర్టువారియెదుట 29-8-61 తేదీ పగలు 11 గంటలు లగాయతు బహిరంగముగ వేలము వేయబడును. యీ స్థిరాస్తుల వివరాలు గారి ఆఫీసులోను మా ఆఫీసులోను తెలుసుకొనవలెను.

—: షెడ్యూలు :—

1-వ వస్తువుకి హద్దులు:-

[తూ] 12 x. బోడా సత్యరాజులు గారి ఆఫీసువున్న ఇల్లు-స్థలం [ద] 15 x. 1'-4" రాజవీధి [ప] 12 x. పుండూరు హైస్కూలు మార్జిను [వు] 14 x. 0'-9" యిందలి 2-వ ప్రతి కొంత బోడా సత్యరాజు గారి ఆఫీసు యిల్లు-పందు కొంత మేర (2) ప్రతికి హద్దులు: [తూ] 3 x. బోడా సత్యరాజు గారి ఆఫీసు వున్న యింటిపందు [ద] 13 x. యిందలి 1 ప్రతి [ప] 4 x. పుండూరు హైస్కూలుమార్జిను [వు] 13 x. వల్లూరు వనమ్మ యింటిగోడ. యీ హద్దులమధ్యస్తమయిన 1-వ వస్తువులోని స్థలములు యిందలి పెంకులు మండువాభవంతి తలుపులు ద్వారబంధములు వగయిరాలున్న 2-వ అయిటంలోని పెంకుటి సావిడిన్నీ వగయిరా. Upset price రూ. 6000/-.

— పి. సిహెచ్. గవర్రాజు,
వాది అడ్వకేటు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

Kanigiri D. M. C.

O. S. 310 of 53. E. P. 19 of 61.

భార్గవరపు చంచమ్మ — డిక్రీహోల్డర్సు.

Representing by her power of attorney agent: మలిశెట్టి లక్ష్మీనర్సుశెట్టి

బోడాల చెంచురామయ్య — జె. డెటరు.

యీ పెంబరున ఇందుక్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం వేయుటకు గాను 28-8-1961 తేదీకి వాయిదా వేసియున్నారు. వాయిదాలో పై కోర్టుయెదుట సా॥ 4 గంటలకు పాటలు జరుగును. గనుక పాటలు పెట్టువారు వాయిదాలోజన హాజరు అయి పాటలు పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

కందుకూరు తా॥ కందుకూరు గ్రామంలో నె 6 వ వార్డు నె 190 వ పెంకుటియిల్లు - ఖాళీస్థలముకు హద్దులు:- [తూ] బజారు [ద] చిన్న రాధాకృష్ణయ్య తా॥ పెంకుటిల్లు, కొంతవరకు రొడ్డి తాలూకు జాయింటుగోడ, కొంతవరకు పొత్తూరి వరలక్ష్మమ్మ స్థలం [ప] గుణ్ణంశెట్టి [వు] వాది తాలూకున్నూ, ప్రతివాది తాలూకున్నూ జాయింటుగోడ కొంతవరకు, వాది తా॥ ఖాళీస్థలము కొంతవరకు. యీ హద్దులలోని 1½ గది పెరట్లు కారుకు నిర్మించిన 3 గదుల యిల్లు 1 టిన్ని యీ యింటికి తూర్పు-పడమర పెంకుటి కంచలు 1½ గది. పెరటి: 4½ గదులు, యీ యింటికి సంబంధించిన ఖాళీస్థలం షుమారు 18 గదులు యీ యిండ్ల పైకప్పు సామాన్లు, దూలములు, మూసములు వగైరాలు సహా—

—కి యిం రూ. 5000/- లు.

— పసని రామకృష్ణయ్య,
డిక్రీహోల్డరు ప్లీడరు.

నెల్లూరు వార్తలు

విమర్శకుడు

డాక్టరు శ్రీ గోపాలరెడ్డి

కేంద్ర పబ్లిక్ వర్కుస శాఖామాత్యులు డాక్టరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ రోజు ఉదయం నెల్లూరువిచ్చేశారు. జిల్లాలో వారి కార్యక్రమ వివరం:-

21 తే:- సా. 4-30 అన్నారెడ్డిపాలెం; 5-30 మద్యూరు మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం; 7-30 మర్రిపాడు.

22 తే:- ఉ. 8 పల్లిపాడు, 9 నడిమిసిలి, 10-30 కడితిపాళెం భోజనం, విశ్రాంతి; 3 గంగపట్నం, సా. 4-30 జగదేవిపేట, 6 ఇందుకూరుపేట, రాత్రి నెల్లూరు.

23 తేది:- ఉ. 9 గం. విదూరు మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం, 11 అనుమసముద్రంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం, 1 గం. కావలిపత్తి భోజనం, విశ్రాంతి; 3 చేజర్ల కమ్యూనిటీహాలు ప్రారంభోత్సవం; సా. 4 తూర్పుకంభంపాడు మిడిల్ స్కూలు ప్రారంభోత్సవం; 6-30 కలువాయి మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం; రాత్రి నెల్లూరు.

24 తే:- ఉ. 9 వావిళ్ళ, దంపూరు, రామతీర్థం, దండిగుంట; సా. 4 గండవరంలో, 6 కలమందిలో బహిరంగ సభలు; రాత్రి నెల్లూరు.

25 తేది:- గూడూరు తాలూకా కోత్తపాలెం, వాకాడు హాస్టలు భవనాల ప్రవేశోత్సవం; రాత్రి గూడూరు.

26 తేది:- గూడూరునుండి ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు, అచ్చటనుండి విమానంలో ఢిల్లీకి ప్రయాణం.

బి. ఇడి. సీట్లలో అవినీతి

నెల్లూరు ట్రెయినింగ్ కాలేజి సీట్ల విషయంలో అవినీతినిగూర్చి యీ సంవత్సరం బహిరంగంగా వినబడినంత అపవాదు యిది వరలో ఎప్పుడూ, ఏ విషయంలోనూ వినబడలేదు. సెలక్షన్ ఒక మార్కెట్‌గా తయారయినట్లు ప్రతి ఒక్కరినోటా వానింది. రెండు వందల రూపాయలు తెచ్చుకున్న ఒక విద్యార్థి తక్కువపడిన వందరూపాయలు చేబదుళ్ల ద్వారా సమకూర్చుకోవడాన్ని యీ విమర్శకుడే గాదు యింకా కొంతమంది ప్రత్యక్షంగా చూచారు. ఆ హెడ్మాష్టరుగారిని సభ్యుడుగా నియమించి నప్పుడే యింతకంటే భిన్నంగా జరుగుతుందని ఎవ్వరూ అనుకోలేదు. కాబట్టి యిది అంత ఆశ్చర్యం కాదుగాని, మరీ యింత విచ్చలవిడి వ్యవహారమా? ఇంతబహిరంగ అవినీతా? సిగ్గు! సిగ్గు!! ఇకముందైనా యిలాంటివారిని నియమించి విద్యారంగాన్ని అపవిత్రం చేయకుండడం, కాంగ్రెసు ప్రభుత్వం అప్రతిష్ఠపాలు గాకుండడం అవసరం.

కలరా—మశూచి: 8 మంది మరణం

కలరావల్ల కనిగిరి తాలూకాలో 7 మంది (ఎగువపల్లెలో 2గురు, గుడివారిపల్లెలో 4గురు కమ్మవారిపాలెంలో ఒకరు); మశూచివల్ల వెంకటగిరి తాలూకా పాలకొండ గ్రామంలో ఒకరు మరణించినట్లు తెలుస్తున్నది. కలరా కనిగిరి తాలూకానుండి కందుకూరు తాలూకా పచ్చవ గ్రామానికి వ్యాపించినట్లు ఆరోగ్యశాఖవారికి వర్తమానం అందినది.

రెండు మూడు సంవత్సరాలుగా జిల్లాలో కలరా మరణాలు యింతగా లేవు. అసలు కలరాకు యిది సీజను గాదు. జిల్లా ఆరోగ్యశాఖ తక్షణం ఆ ప్రాంతాలలో నివారణచర్యలను గడంగాలని కోరుతున్నాము.

మంచినీటి పథకం

45లక్షలు వ్యయమయ్యే నెల్లూరు భాగ్య మంచినీటి పథక ప్రథమదశ నిర్మాణానికి ప్రభుత్వం విధించిన షరతులను ఆమోదిస్తూ, 17తేది, వైస్‌ఛైర్మన్ శ్రీ పేరూరు లక్ష్మణగుప్త అధ్యక్షతన సమావేశమైన మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ప్రభుత్వ షరతులివి:-

1. మునిసిపల్ నిధులనుండి 7 లక్షల రూపాయలు వెంటనే డిపాజిటు చేయాలి.

2. సంవత్సరానికి లక్ష వంతున మూడు సంవత్సరాలు మూడు లక్షలు చెల్లించాలి.

3. 4½ శాతం వడ్డీతో, పదేళ్లలో తీరిగ చెల్లించే షరతుతో, రిజర్వుబ్యాంకు ఆమోదంతో ప్రజలనుండి 30 లక్షల రూపాయలు ఋణం సేకరించుటకు మునిసిపాలిటీ పూనుకోవాలి. దీనికి ప్రభుత్వం హామీయిస్తుంది.

మునిసిపాలిటీ యిప్పటికే 5 లక్షల రూపాయలు చెల్లించివుంది. మునిసిపాలిటీ ధనవసతి, ఆదాయం పెంచుకోదగిన అవకాశాలు, ఋణం చెల్లించుటకువుండే వసతులు మున్నగు అన్ని విషయాలనుగూర్చి శ్రీ లక్ష్మణగుప్త చక్కగా వివరించారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ అనంతరామయ్య తీర్మానాన్ని వాయిదా వేయవలసిందిగా ప్రతిపాదించిన తీర్మానం ఓటింగు తీసుకోబడి వీగిపోయింది. వారే ప్రతిపాదించిన మరొక తీర్మానంకూడావీగిపోయింది. కడకు ప్రభుత్వ షరతులను ఆమోదిస్తూ, స్కీమును అమలు జరపాలనే అధికార తీర్మానం ఆమోదించబడింది.

అత్యంత ముఖ్యమైన యీ పౌర సౌకర్యం విషయంలో ప్రతిపక్ష కౌన్సిలర్ల అర్థంలేని వ్యతిరేకత, ప్రజా సమస్యలకట్ల వారి చిత్తశుద్ధికి తార్కాణంగా వుండగలదు.

ఇంత ప్రధానమైన విషయం చర్చనీయాంశంగా వున్నప్పుడు అధికార వర్గంవారు 22 మందిలో 10మంది; ప్రతిపక్షం 10 మందిలో 5గురు మాత్రం హాజరు కావడం శోచనీయం.

కలెక్టరుకు వీడ్కోలు

బదలీ అయిన కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణగారి గౌరవార్థం, నెల్లూరు సంక్షేమ సంఘ సంయుక్త అధ్యక్షుని హోదాలో శ్రీ తిక్కవరపు రామరెడ్డి, 14 తేది, సెంట్రల్ బ్యాంకి భవనంలో అల్పాహారవిందు చేశారు. రామకృష్ణ దంపతులు, కొత్తకలెక్టరు మున్నగు అధికార, అనధికారముఖ్యులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణగారి సత్సేవలను గూర్చి, జిల్లాపురోభివృద్ధికట్ల వారు ప్రదర్శించిన శ్రద్ధాసక్తులనుగూర్చి ప్రశంసిస్తూ, వారి బదలీ కొంత కష్టమైనా, వారి అభ్యున్నతి దృష్ట్యా వీడ్కోలిస్తున్నామన్నారు శ్రీ రామరెడ్డి.

ప్రభుత్వంమీద ఎటువంటి అభిప్రాయమున్నా, తన పట్ల నెల్లూరు మండలంలోని అన్నివర్గాల ప్రజలు ప్రత్యేకాభిమానాన్ని చూపారని, బాధ్యతల నిర్వహణలో తనతో పూర్తిగా సహకరించారని, తానెచ్చటవున్నా నెల్లూరును మరచిపోనని, ఒక పౌరునివలె తిరిగివచ్చి ఇక్కడి విజ్ఞానాన్ని చూడపోగలనని...



స్వర్గీయ దేగా రామరెడ్డి

వనిచెప్పూ, శ్రీ రామకృష్ణ, జిల్లాపురోభివృద్ధి మున్నగు విషయాలలో శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారి కృషిని అభినందించారు. శ్రీ ఒబ్బేటి విశ్వనాథరావు వందనసమర్పణం చేశారు.

పాలకల్తీకి జరిమానా

పాలల్లో నీళ్ళుకలిపి విక్రయించిన నేరానికి నెల్లూరు సహకార పాలసరఫరా సంఘం అధ్యక్షునికి నెల్లూరు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు విధించిన రూ. 100 లు జరిమానా, లేక రెండు నెలలు విడిశైదు అప్పీలులో జిల్లా సెషన్సుజడ్జి శ్రీ సమియుద్దీన్ మహమ్మద్ ఖాయపరుస్తూ 7 తేది తీర్పు చెప్పారు.

ఈ పాల సరఫరా సంఘంలో ఇలాంటి అవినీతి, అక్రమాలు, ధన దుర్వినియోగాలు విచ్చలవిడిగా సాగుతున్నవి. వీటి నరికట్టలేకుండా, సంఘాన్ని సక్రమంగా నిర్వహించలేకుండా శ్రీ ఒబ్బేటి విశ్వనాథరావులాటి పెద్దలు ఆసంఘ పదవులను అంటిపెట్టుకొని వుండడం ఈ విధంగా అపకీర్తిపాలు కావడానికే గదా!

ఉరిశిక్ష

నాయుడుపేట యిలాకా తేటపేటలో 1-5-61 తేది కమలమ్మ అను స్త్రీని హత్యచేశాడని పురం సుబ్బులుమీద మోపబడిన నేరాన్ని నెల్లూరు అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ బి. సుసమూర్తిరావు విచారించి, సుబ్బులుకు ఉరిశిక్షవిధిస్తూ, 15 తేది తీర్పుచెప్పారు.

కమలమ్మ కొంతకాలం సుబ్బులుతో కాపురంచేసి విడిపోయి వేరొకరితో వున్నదనే క్రోధంతో సుబ్బులు యీ హత్యకు పూనుకున్నాడని ప్రాసిక్యూషన్ కథనం.

ఇది, విషయాలనుబట్టి ఒక వ్యక్తి, అతి క్రూరంగా, నిర్దయగా, కఠిన హృదయంతో, ఉద్దేశ్యపూర్వకంగా జరిపిన నేరమని, అందువల్ల మర్దాయి శిక్షమ్మ ప్రతిదా ఆ వ్యక్తికి తగినదని న్యాయమూర్తి తన తీర్పులో వెలిబుచ్చారు.

కురిచేడు హత్య : అరెస్టులు

9 తేది రాత్రి జరిగిన కొనగండ్ల లక్ష్మీనారాయణ హత్యసందర్భంలో, మేకల వెంకటరెడ్డి, పెనుగొండ పుల్లారెడ్డి, ఆవుల అనిమిరెడ్డి, మంగొపూడి పెదకాసిం, మంగొపూడి చినకాసింలు అరెస్టు గావించబడినట్లు తెలుస్తున్నది.

వివాదాస్పదమైన కురిచేడు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. యల్. నరసింహారావు ఎట్టకేలకు...

పోలీసు నీరామాంపురంకు బదలీ చేయబడి, వారి స్థానంలో శ్రీ యస్. వి. కృష్ణమూర్తి నియమింపబడినట్లుకూడా తెలుస్తున్నది.

బస్సుక్రింద వృద్ధస్త్రీ మరణం

నెల్లూరు కోటమిట్ట రోడ్డులో 19 తేది సాయంత్రం నకిలీదారి సో మ శే ఖ ర్ బస్ ఎ. పి. యన్. 979 క్రింద షేక్ బీబూబీ అనే 60 ఏండ్ల ముస్లిం వృద్ధస్త్రీ పడి మరణించినదట. డ్రైవరు షేక్ రసూల్ అరెస్టు గావింపబడినాడు.

మరణాలు

ప్రసిద్ధ దంత వైద్యులు డాక్టరు కె. మోహనరావుగారి తల్లి శ్రీమతి అన్నపూర్ణమ్మగారు స్వర్గస్థులైనారట. తల్లిని కోల్పోయిన డాక్టరు సోదరులకు మా సానుభూతి.

• • •

నెల్లూరు వైశ్య ప్రముఖుడు, అనేక ధర్మకార్యాలకు పురోగామిగా సహాయపడిన దాత శ్రీ బొమ్మన శేషయ్యశెట్టి తన 95 ఏట కాలధర్మం చెందారట. వారి కుటుంబానికి మా సానుభూతి.

సోమశిల యాగము

అష్టగ్రహకూటంవలన ఆపద్ధాలు సంభవించకుండ, లోక కళ్యాణార్థం శ్రీ నారాయణమహారాజ్ ప్రేరణతో; శ్రీ ఉత్పల కృష్ణమూర్తి దీక్షతో; శ్రీయుతులు గణపతి దీక్షితులు, మాణిక్య దీక్షితులు, చతుర్వేదుల లక్ష్మీనృసింహశర్మ గారల అధ్వర్యంలో అతిరుద్రస్వాహాకార సహస్రచండీ యాగము, 3 నుండి 14 తేదివరకు సోమశిలలో పవిత్ర పినాకినీ తీరాన శ్రీ కామాక్షీసమేత సోమేశ్వరుని సన్నిధానంలో దిగ్విజయంగా జరిగింది. లక్షకుపైగా ప్రజలు యీ యాగాన్ని భక్తితో దర్శించి ధన్యులైనారని యీ పరిశీలించివచ్చిన శ్రీ ఇంద్రగంటి మహాదానందంతో తెల్పుతున్నారు.

నెల్లూరు సినిమాలు

శేష్‌మహల్: మాయాబజార్
మ్యాటినీ: Seven Thunders
రంగమహల్: జిస్ దేశ్ మేఁగంగా బహతీహై
విహారీ: కన్నకొడుకు
శ్రీ కృష్ణ: నర్గో పెళ్ళి
విజయమహల్: కాటసారి
వెంకటేశ్వర: భాగ్యరేఖ
మ్యాటినీ: సోనేకీ చిడియా (హింది)
వాణి: శాంత
విజయలక్ష్మి: కలిసివుంటే కలదుసుఖము
మ్యాటినీ: Gun Buel at Durango

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1.కి	375— 0—0
జి. బి.		380— 0—0
తెల్లకేసర్లు		310— 0—0
ఎర్రకేసర్లు		300— 0—0
రాగులు		385— 0—0
జొన్నలు		440— 0—0
మె॥ బియ్యం 166 పా.		54— 0—0
ఉలవలు	తూము 1.కి	20— 0—0
కచ్చపెసలు	,,	24— 0—0
పల్లపెసలు	,,	29— 0—0
మినుములు	,,	32— 0—0
కందులు	,,	28— 0—0

వెండి-బంగారు

బంగారు సవర	96— 0—0
సవరెత్తు బంగారు	92— 0—0
వెండి తులం 1.కి	2— 6—0

ఏటికి నీరు

సంగం ఆనకట్టమీద యీవారం ఒక అడుగు నీరున్నది. నెల్లూరు ఆనకట్టవద్ద కూడా యీవారం నీరు తగులవచ్చునని తెలుస్తున్నది.

గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

రైలుపెట్టెలో శవం

10 తేది మద్రాసుకు పోవు డీలక్సు రైలులోని ఒక పెట్టెలో షుమారు 27 సంవత్సరాల వయస్సుగల ఒక యువకుని శవం గూడూరు స్టేషనులో కనుగొనబడింది. ఇతని పేరు ఎన్. కృష్ణస్వామి అని, పాలఘాట్ వాస్తవ్యుడు శ్రీ నారాయణన్ చెట్టియార్ కుమారుడని, సిమ్లాలో మిలిటరీ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ, సిక్ లీవుమీద ఢిల్లీనుండి మద్రాసుకు ప్రయాణం చేస్తుండినాడని తెలుస్తున్నది.

కృష్ణస్వామి శవం గూడూరు గవర్నమెంటు ఆస్పత్రిలో పోస్టుమార్టెమ్ గావింపబడింది. క్షయవ్యాధి వలన అతను మరణించి వుంటాడని అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

'నీవు' అన్నందుకు పరువు నష్టం దావా

తనను నాయుడుపేట ఫారెస్టరు శ్రీ మహమ్మద్ మొహిదీన్ ఖాన్ పంపిన ఒక నోటీసులో 'మీరు' అనుటకుబదులు 'నీవు' అను మాట వుపయోగించాడని, తాను సూళ్లూరుపేట ప్రాంతంలో రూ 500 లు శిస్తుచెల్లించు గౌరవనీయమైన కుటుంబీకుడనని, 'నీవు' అన్నపదం తన గౌరవానికి భంగం కలిగించిందని, నెల్లూరుపల్లె వాస్తవ్యులు శ్రీ నల్లారెడ్డి వెంకురెడ్డి, సదరు ఫారెస్టరునుండి రూ 300లు పరిహారంకోరుతూ, స్థానిక మునిసిఫ్ మేజస్ట్రేటు కోర్టులో దావా వేశారు.

దావా వేయుటపూర్వం శ్రీ వెంకురెడ్డి, క్షమాపణ చెప్పవలసిందిగా శ్రీ ఖాన్‌కు నోటీసు పంపారని, కాని వారు 'నీవు' పద ప్రయోగాన్ని సమర్థించుకుంటూ జవాబు పంపారని తెలుస్తున్నది.

కాశీపురం కొట్లాట

గవర్నమెంటు పోరంబోకు భూమికి సంబంధించిన వివాదం గ్రామంలోని రెండు వర్గాలమధ్య 12 తేది కొట్లాటగా పరిణమించింది. 12 మంది గాయపడియారని, యిందులో ఆరుగురు కోటలో, ఆరుగురు గూడూరు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారని తెలుస్తున్నది. ఇంతవరకు అరెస్టులేమీ జరుగలేదు. గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ సయ్యద్ హుసేన్ దర్యాప్తు చేస్తున్నారు.

ఈ కేసుకు సంబంధించి స్థానిక కాంగ్రెస్, స్వతంత్రపార్టీ ప్రముఖులు ప్రోత్సహిస్తున్నారని వదంతి!

డేగావారి ఖండ్రిక కేసు కొట్టివేత

9—8—60 తేది పొలంనుండి వస్తూండగా షేక్ రాజాసాహెబు, అతని కుమారుడు ఖాసింలను కర్రలు, ఈదరకత్తులు వగైరాలతో కొట్టి గాయపరచారని, పి. వీరరాఘవులు చెట్టి, మరి పదకొండుమందిమీద మోపబడిన నేరాన్ని గూడూరు మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ ఎన్. కృష్ణమూర్తి విచారించి త్రోసివేస్తూ 13 తేది తీర్పుచెప్పారు.

ముద్దాయిలు శ్రీ డి. కోదండరామరెడ్డి పార్టీకి చెందినవారని, గాయపడినవారు వారి వ్యతిరేకవర్గానికిచెందిన శ్రీ కృష్ణారెడ్డి పార్టీవారని, పంచాయతీ ఎన్నికలప్పటినుంచి ఈ పార్టీ కక్షలకు కారణమని ప్రాసిక్యూషన్ వాదం. ముద్దాయిలతో ముగ్గురు పొలంనుండి వస్తుండగా ప్రాసిక్యూషన్ పార్టీవారు వారిని కొట్టి గాయపరచారని, మొగత 9 మందిమీద పార్టీకక్ష వలన నేరం మోపారని డిఫెన్సుపక్షం ఎదురువాదం.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు దహాన్ నుండి 17 తేది వచ్చారు. బుచ్చిలో వున్నారు.

శివారెడ్డి పద్యాలు

రక్తదాత

నలుబదికర్యాయమ్ములు
కలవెత్తురుదానమొంసగి కర్ణుతో బలితో
తులతూగాడీకన్నిట
తలమే నరసింహరావు; తమ్ముసుతింపన్.

పుస్తకాల్లోవుంది పూర్వంలాంటోళ్ళారా
అస్థులిచ్చె సెవడో ఆశ్రయిస్తె,
నెత్తురిచ్చుత్యాగి నేలదాని యెవడండి?
యీ యుగంలా యిక్కడేపుడక్క.

బుద్ధిబుడి తెలివిని భూదానమివ్వండి
వస్త్రదానమివ్వండి వసతివుంటె
ఒడ్డుదానమిస్తె బలహీనమౌతారు
తన్నుమాల్నిధర్మం తగవుగాదు.

నెత్తురున్నవాడు వృత్తమమనుజుండు
రక్తమున్నవాడు రాజరాజు
ఆదరించదెవడు ఆరిలా స్వభావ్యాక
లక్కదిక్కులాల; బలముదగ్గ.

తన్నకేస్తెవచ్చె తల్లక్రిందులకేమండి?
నొవ్వకేస్తెవచ్చి నోరిగొడెండి?
యిది నవీనయుగము ఏమిచ్చిలాభంబు
పేదతెల్లమొగ్గెు పిచ్చితండ్రి!

పాఠ్యగ్రంథాలు

ఎందుకండి! పాఠ్యగ్రంథాల విషయంలో
ఆంధ్రిగార్న మెంటు అడ్డుపడుట?

10 వ సారి రక్తదానం

శ్రీ పెళ్లకూరు గోపీకృష్ణ 10 వ పర్యాయం తమరక్తాన్ని మద్రాసు బ్లడ్ బ్యాంకులో దానమిచ్చారట. ప్రతి మూడుమాసాలకొకసారి వీరు యిలా రక్తదానం చేస్తున్నారు. ఆంధ్రలోని గ్రామసీమలలో రక్తదాన వుద్యమవ్యాప్తికి మొబైల్ బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు.

నేడొ పాఠ్యపుస్తకాలు మేడగట్టిస్తారు
ఆంధ్రరాజధాన్లో హైదరాబాద్లో.

కవరువుంటేవుల్లో ప్రతినిన్నవిషయాలూ
శ్రేయుతెలిసి పెద్ద పలితకోత
పిటుకులాట భేరం; వ్యతిరేకమొస్తుంది
ఎన్నికల్లో రేపు యెంతదెబ్బ.

పాఠ్యపుస్తకాలు తరివస్తుకిచ్చారు,
సమితికిచ్చినారు చాలచోట్ల,
అందుకొటు గావు ఆయొగ్యులజెప్తారు
తీరుకొటుగాక తిరగలేక.

మా తపాలా

కాలు కూతపాల బయలుదేరించారు
వచ్చెమాపులేదు జబ్బువల్ల
యేగతేమిటింటో; ఏర్పాటుకెయ్యండి
మనిషినొకని, తపేమంచికోట.

కామ్రేడ్ సుందరయ్య

సుందరయ్యగార్ని సాయేటు మిత్రుణ్ణి,
కృచ్చెవయ్యమంత్రి కుడిభుజాన్ని
కమ్యూనిస్టుల్లో త్తి కార్యవర్గంలోని
తీసుకోల, నోముసోముల.

చదువుసాముగీము సకలమీదేశంలో,
తిండితిప్పలతిడి యిండియాలో,
కాని మనసు బుద్ధి కన్న చైనాపైన;
యిదోరకపు తెగులు యిండ్రమెహా.

బలదేవసింగు

బలదేవసింగు మరణము
కలవరపరిచింది చావు కంతలసి కా
వలెనన్నరాడు, వద్దని
విలపించినపోడు రానివిషయమె కేరా;

కేసరి పైర్లకు...

ఎముకల పిండి - ఎముకల జవ

అత్యద్భుతంగా పనిజేయును.

మాచే తయారుచేయబడి - ప్రభుత్వంచే రిజిస్ట్రేషను సర్టిఫికేటు పొందబడి - అన్ని పైరకు ఉపకరించు

**** మిశ్రమ ఎరువులు ****

కేరళ ప్రభుత్వ ఫ్యాక్టరీలో తయారైన

సూపర్ ఫాస్ఫేటు

సరిక్రొత్త సరుకు

అన్ని పైరకు

తెగుళ్ళ మందులు, స్ప్రేయర్లు, డస్టర్లు

మా వద్ద తయారుగా వున్నవి - రైతులు త్వరపడవలెను.

ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

స్టోన్‌హవుస్‌పేట (రేబాలవారివీధి) నెల్లూరు

నెల్లూరు టెలిఫోన్ : 67. * కొడవలూరు టెలిఫోన్ : 3.

యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O. S. 98 of 1959. E. P. 234 of 1960.

శ్రీనగాల బుల్లినూకరాజు —వాది.

మూరిశెట్టి సోమునాయుడు వగైరాలు

... —ప్రతివాదులు.

ప్రతివాదులు తా॥ యీ దిగువ షెడ్యూలు ఆస్తిని 14-8-1961 తేది పై కోర్టులో పగలు 10 గంటల లగాయతు సా. 5 గంటల వరకు యాలము వేయబడును.

— షెడ్యూలు —

విశాఖపట్నం జిల్లా, యలమంచిలి సబు రి. సె 5 రు జగ్గన్నపేట గ్రామం తా॥ భూముల వివరము:- 1-వ ప్రతి: గ. జి. కల్లం రీ సర్వే నె 35 రు యె 6-63 ట్లలో ⅓ వంతు యె 2-21 సెంట్లు పమిష్టి వాటా. 2-వ ప్రతి: గ. జి. కల్లం రీ సర్వే నె 43 రు యె 3-26 ట్లలో ⅓ వంతు యె 1-08⅔ ట్లు పమిష్టి వాటా. 3-వ ప్రతి: గ. జి. కల్లం రీ సర్వే నె 44 రు యె 3-35 ట్లు భూమి. మొత్తం: యె 6-64⅔ ట్లు భూములపైన (1) వాదికింద్రి పేర 12-7-41 తేదిన ప్రతివాద్లు వ్రాసినటువంటిన్ని దర్మిలా మొలబూరు నారాయణమూర్తిగారి పేర ట్రాన్సఫర్ కాబడి తిరిగి సదరు నారాయణమూర్తిగారు యీ వాది పేర 19-6-54 తేదిన ట్రాన్సఫర్ చేసిన రూ. 2800/- లకు గల రిజిస్టరు స్వాధీనము తనఖా భూమిన్ని (2) ప్రతివాద్లు వాదిపేర 21-6-54 తేదిన రూ. 14,000/- లకు నెల 1-కి 100-కి రూ. 0-12-0 ల చొప్పున వడ్డీ వగైరా షరతులతో వ్రాసియిచ్చిన రిజిస్టరు అయివేజా తనఖా బాకీకి లోబర్చిన్ని (3) ప్రతివాద్లు శ్రీ గవర్నమెంటువారివద్ద 14-9-50 తేదిని తీసుకొని వచ్చిన గవర్నమెంటులోను అసలు 300—200 రూపాయలు బాకీలున్నూ లోబర్చి కూప, వృక్ష, జలాధార సహితం యాలము కాబడును. పై తనఖాలకు లోబర్చి సర్కారుకిమ్మతు రూ. 4000/- లు.

— ఆకెళ్ళ సత్యపాండురంగవిఠలు, వాది అడ్వకేటు.

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 430 of 52. E. P, 1264 of 60.

కమమూర్తి వెంకటరమణ, కాకినాడ—వాది.

(1) గంధం సత్యం (2) యీ. అచ్యుతరామయ్య, పాకిర-కాకినాడ—ప్రతివాదులు.

పై నెంబరు తనఖా డిక్రీ బాకీగాను ప్రతివాద్లు తా॥ యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారియెదుట 11-8-1961 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము వేయబడును. — షెడ్యూలు —

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ మునిసిపాలిటీ, కాకినాడ పట్నం (బ్యాంకి రోడ్డు) వల్లభాయి రోడ్డుకు తూర్పువున్న M. C. 15/6153, New 3291, క్రొత్త నె 18/8737 రు (డోర్ నె 32-9-3 రు) గల పెంకుటిల్లుకు హద్దులు:- [తూ] అ. 53 లు బాలాంత్రపు వెంకటకృష్ణారావుగారి స్థలం [ద] అ. 29 లు మునిసిపాల్టి [ప] అ. 29 లు రాజగల్లి స్థలం, అవతల గంధం కోటేశ్వరరావు స్థలం [ఉ] అ. 53 లు సుందర వెంకన్నగారి గోడకొంత, మార్గంకొంత. 2-వ ప్రతివాది ఖాళీస్థలం:-[తూ] అ. 15-8 బాలాంత్రపు వెంకటకృష్ణారావుగారి స్థలము [ద] అ. 20-6 మార్గస్థలం - అవతల గంధం మహాలక్ష్మిగారి గోడ [ఉ] అ. 15-8 సందు స్థలం [ప] అ. 20-3 గంధం కోటేశ్వరరావుగారి స్థలం. సదరు రెండు క్రయలు తా॥ నికేవల స్థలం 1-వ ప్రతివాది పెంకుటింట్లు వస్తాదులు 1-వ అయిటంః- రూ. 4000/- లు. 2-వ అయిటంః- రూ. 400/- లు.

— చక్కా సూర్యనారాయణమూర్తి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

నెల్లూరు ఎలక్షన్ ముచ్చట్లు

(4-వ పేజీ తరువాయి)

వాడ గోపాలరెడ్డి గారు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తారు. వీరి రాజ్యసభసభ్యత్వ గడువు 1965 వరకు వున్నా, క్యాబినెట్ హోదా మంత్రులు పార్లమెంటుసభ్యులుగా వుండాలని ప్రధాని పాటిస్తున్న సాంప్రదాయాన్నిబట్టి, వీరికి ఆ హోదా రేపు ఎన్నికల అనంతర మైనా తప్పక వచ్చే అవకాశమున్నది కాబట్టి, శ్రీ గోపాలరెడ్డి పార్లమెంటుకు పోటీచేయుటకే నిర్ణయించుకున్నారు.

ఇచ్చట స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి పోటీవుంటుందా లేదా అనేది యింకా మరుగులోనే వున్నది. వారు నూటికి 90 పాళ్లు పోటీ చేయరని వారి వర్గాలలో వినిపించేమాట. కాని పార్టీ వారిని పోటీచేయమని ఆదేశిస్తుందని స్వతంత్రులంటారు. కమ్యూనిస్టుఅభ్యర్థిగా శ్రీపుచ్చలపల్లి సుందరయ్యవుంటారని ఒకపుకారు. లేదు, వారు పార్లమెంటుకుగాని, శాసనసభకుగాని పోటీచేయరని, సంస్థ కార్యకలాపాలకట్లే కేంద్రీకరిస్తారని ఒక వార్త. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిత్వాన్ని 1952 లో ఆ పార్టీ అభ్యర్థిగా గెలిచిన ఒంగోలీయుడు శ్రీ వీరరాఘవయ్యగారుకూడా కోరారని వదంతి.

◆ ◆ ◆

నెల్లూరు రిజర్వుడు స్థానానికి పాత సభ్యుడు శ్రీ బి. అంజనప్ప, శ్రీ గోరాబత్తిన చిన్నయ్య, సూళ్లూరుపేట శాసనసభ్యుడు శ్రీ యం. మునస్వామి, మాజీ శాసనసభ్యుడు శ్రీ యం. నాగాదాసు, వినబడుతున్నారు. వీరిలో అంజనప్పగారికే కింద, పైనాకూడా పలుకుబడి ఎక్కువగా కనబడుతుంది. అందువల్ల యీ అభ్యర్థిత్వం వారికే లభించవచ్చు.

ఈ స్థానంలో యితర పార్టీల విషయం యింకా ఏమీ బయటకు రాలేదు.

అసెంబ్లీ స్థానాలు

ఈ నెలాఖరులోగా కాంగ్రెస్‌కు దరఖాస్తులు పెట్టవలసిన స్థానాలు.-ఉదయగిరి, దర్శి, కొండపి, ఆత్మకూరు, నెల్లూరు, సర్వేపల్లి అనీ; తక్కినవాటికి యింకా లేదీ నిర్ణయంకాలేదని తెలుస్తున్నది. ఇప్పటికి ఏ స్థానానికీ ఎవ్వరూ దరఖాస్తులు పెట్టలేదు. కాని ప్రస్తావనలో వున్నవారు, ప్రయత్నించేవారు లేకపోలేదు.

దర్శి

పాతవాడు డి. వి. రమణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా వుండవచ్చు. స్వతంత్రుడుగా గాని, స్వతంత్రపార్టీవాడుగాగాని శ్రీ రావిపాటి మహానంద పోటీతప్పదు. ఇక్కడ కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ యల్లమందారెడ్డిగారి అర్ధాంగి శ్రీమతి సరళాదేవి వుండవచ్చునంటారు. కాని స్వతంత్రపార్టీతో గాని, మహానందతో గాని కమ్యూనిస్టులకు ఏదైనాపొత్తుకుదిరితే బహుశా యిచ్చట కమ్యూనిస్టుల అభ్యర్థి లేకపోవచ్చు.

కొండపి

ఇచ్చట బలమైన అభ్యర్థి శ్రీ నాయుడుగారే. వారు శాసనసభ్యుడు యీ నియోజకవర్గంలో కాంగ్రెస్ తక్కువచేంపిన విస్తరా తుందేమోనని మా భయం. నాయుడుగారు కందుకూరుకే నిర్ణయ మైతే, సమితి శ్రీ కోటయ్యనాయుడుకిచ్చి, శాసనసభ అభ్యర్థిత్వం శ్రీ పట్టాభికిస్తారేమో!

ఇచ్చట కమ్యూనిస్టు అభ్యర్థిగా పాతవాడు వెంకటసుబ్బయ్యగాని, లేక శ్రీ కరుమూరు రామకోటయ్య అల్లుడు గాని వుండవచ్చు.

నందిపాడు

ఇచ్చట కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి మూడు పేర్లు వినబడుతున్నవి. శ్రీ కోని రామయ్య చౌదరి, శ్రీ టి. వి. చలమారెడ్డి, కావలి న్యాయవాది శ్రీ టి. గామమూర్తి. శ్రీ రామయ్యచౌదరి 21 తేది ఏ. సి. అధ్యక్షతన నర్రవాడలో ఆ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ఏ. సి. కూడా కదకు వీరి అభ్యర్థిత్వాన్నే అభిమానించవచ్చు. కాని చలమారెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయింపజేయాలనే ఆలోచన, కృషికూడా పై నాయకుల అండతో ఆ తాలూకా కాంగ్రెస్ వాదుల కొందరిలో కనబడుతుంది.

స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శ్రీ ధనెంకుల నరసింహంగారున్నారు. ఇచ్చట కమ్యూనిస్టులకు చోటులేదు.

ఉదయగిరి

పాత మాలాసాహెబు, వెలిగండ్ల సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి వున్నారు. క్రైస్తవులు శ్రీ జార్జికి టిక్కెట్ యివ్వమని కోరుతున్నారు. కాంగ్రెస్ టిక్కెట్ ఎవరిని వరిస్తుందో? ఉన్న ఒక్క సాహెబును పూడ్చేయుటకు హైకమాండు అంగీకరిస్తుందా?

ఇచ్చట కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీ అభ్యర్థులు తప్పక వుంటారు. వీరే గాదు జనసంఘం వున్నానంటున్నారు 'నెల్లూరు న్యాస్' శ్రీ ఇస్మాయిల్.

ఆత్మకూరు

శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ జి. సి. కొండయ్యగారలు అప్లయిచేస్తారు. పై ఎలక్షన్లో వచ్చినవాదనే ప్రత్యేక అనుకూలత శ్రీ సంజీవరెడ్డికి; కాంగ్రెస్‌తో ధీకొన్నవాదనే డిస్‌క్వాలిఫికేషన్ శ్రీ కొండయ్యకు వుంటాయి. ఈ అభ్యర్థిత్వం శ్రీ సంజీవరెడ్డికే.

కమ్యూనిస్టు శంకరయ్య విషయం తేలలేదు. స్వతంత్రపార్టీకి యిచ్చట స్థానం తక్కువ: అసలు లేదనే చెప్పవచ్చు.

కోవూరు

కాంగ్రెస్ అభ్యర్థిత్వం శ్రీ శేబాల దశరథరామరెడ్డి గారిపైననే పడుతుంది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డికి కాంగ్రెస్‌మతం యిప్పించి, అభ్యర్థిగా నియమింపజేయాలనే ఒక ఆలోచన కొందరిలో వున్నదంటారు. ఎవరో కొందరిలో గాదు అసలు రామచంద్రారెడ్డిగారే ప్రయత్నిస్తున్నారని, ఈ సందర్భముగా హైదరాబాదుకు మూడుప్రయాణాలు కూడా జరిగాయని అంటారు. వీరి వ్యవహారం గోడమీది పిల్లివాటంగా కనుపడుతుంది.

కమ్యూనిస్టు — శ్రీ బస్వారెడ్డిగారేనట. స్వతంత్రులైన దొడ్లావారి వైఖరి యేమిటో తెలియదు.

నెల్లూరు

నెల్లూరుకు తగినఅభ్యర్థి శ్రీ ఏ. సి. కాని వారు దీనిని విడాబిచ్చి పొదలకూరుకో, హైదరాబాదు నగరానికో పోవాలని ఆలోచన. నెల్లూరులో పోటీ చేయకూడదనే వీరి ఆలోచన రాజకీయవర్గాలలో కలకలవిధాల పుకారు గాలికి అవకాశమిస్తున్నది. నెల్లూరులో తన అద్వితీయ స్థానమే, రాష్ట్రరాజకీయాలలో తన పాత్రకానికి, ప్రాధాన్యానికి కారణమైన శ్రీ సుబ్బారెడ్డి వారివిహారపడదు. ఈ లేవిడిని పాముగా విరమించుకుంటారని అనుకుంటాము. సుబ్బారెడ్డిగారు నెల్లూరుతో తెగతెంపులే నిర్ణయించుకుంటే, శ్రీ శేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అభ్యర్థిత్వం ప్రస్తావనలో వున్నది. వీరి అభ్యర్థిత్వ ప్రతిపాదన శ్రీ సుబ్బారెడ్డిగారి నుండే వస్తున్నది. కాని లక్ష్మీనరసారెడ్డిగారు మాత్రం తనకు పనిలేదంటారు, తరకు అంగీకరించవచ్చు. అయితే ఏ. సి. శాసనసభ్యుడు యిచ్చట మరొక ప్రబలమైన అభ్యర్థి — శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య — వుంటారు. వీరు ఢిల్లీవరకు, ప్రధాని రాష్ట్రపతివరకు పోయేవారు.

ఇక్కడ కమ్యూనిస్టు అభ్యర్థి డాక్టరు రామచంద్రారెడ్డా? శ్రీమతి రాజ్యలక్ష్మిదేవా? శ్రీ అనంతరామయ్యా? తేలలేదు. స్వతంత్రపార్టీ, జనసంఘంవారి నామకార్థపు పోటీలు కూడా తప్పకపోవచ్చు.

సర్వేపల్లి

పాత సభ్యుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారున్నారు. కాని వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి, యువజన కాంగ్రెస్ శ్రీ ఎల్. హరిశ్చంద్రారెడ్డిగారల దరఖాస్తులు పడనుండడం తీరని అనుమానాలకు దారితీస్తున్నది. అయినా వీరు వేస్తారో లేదో వేచిచూద్దాం.

ఇక్కడ కమ్యూనిస్టులుగా పద్మనాభయ్య, రామకోటయ్య పేర్లు వినబడుతున్నవి. స్వతంత్రపార్టీకూడా తలవెళ్లబెడుతుందేమో!

పొదలకూరు

ఏ. సి.ని ఆహ్వానించారట స్థానిక కాంగ్రెస్‌వాదులు. ఎలక్షన్ ఖర్చులు, దరఖాస్తు రుసుంకూడా తామే భరిస్తామన్నారట. ఏ. సి. నెల్లూరుజిల్లాలో పోటీచేయడం జరిగితే, అది పొదలకూరే నవేరి నిర్ణయమయి పోయినదంటారు. నియోజకవర్గం మారకూడదనే నియమం అడ్డువస్తుందో లేదో తెలియదు. ఏ. సి. కాకపోతే కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడుగారంటారు. ఆ స్థానానికికూడా శ్రీ జి. సి. కొండయ్యగారి ప్రయత్నం వుండకుండాపోదు.

స్వతంత్ర, కమ్యూనిస్టు అభ్యర్థులుంటారు. కాని, పేర్లు నిర్ధారణగా తెలియడంలేదు.

సూళ్లూరుపేట

శ్రీ తనమాల రమణారెడ్డి, శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి, యింకా కొందరు దరఖాస్తులు పెడతారు. కాని ఇక్కడ శ్రీ పొన్నలూరు కోటారెడ్డికి టిక్కెట్టు యిప్పించాలని ఏ. సి. సంకల్పమట. ఇది ఎంతవరకు నెరవేరుతుందో, ఎంతవరకు అభిలషణీయమో, ఎంతవరకు ప్రయోజనకరమో చూడవలసివుంది.

రిజర్వుడు స్థానాలు

కావలి

ఇది గిరిజనస్థానం. ఇప్పటివరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ సేవకుడు శ్రీ వెలంపల్లి పెంచలయ్య పేరు ఒక్కటిమాత్రం వినబడుతున్నది. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి స్వంతఅభ్యర్థి దరఖాస్తు లేకుండా వుండదు.

స్వతంత్ర అభ్యర్థివుంటాడు. కమ్యూనిస్టులు? బుచ్చి స్థానానికి ఎవరెవరు ఆశపడుతున్నది తెలియదు. శ్రీ నాగాదాసుగారిది మాత్రం ఒక అప్లికేషన్ వుంటుందేమో!

గూడూరును మాదరపాక మునస్వామి కోరుతున్నారట. అభ్యర్థుల నిర్ణయంలో ఏ. సి. మాట నెగ్గేట్లుంటే, యితనికి టిక్కెట్టు రాదు. ఏ. సి. వర్గందృష్టిలో మరొకరెవరో వున్నట్లున్నది.

కమ్యూనిస్టులు, స్వతంత్రులుకూడా దీనిని వదలకపోవచ్చు.

వెంకటగిరిలో అభ్యర్థిత్వం శ్రీ అల్లం కృష్ణయ్యకు వస్తుంది.

స్వతంత్రపార్టీకూడా అభ్యర్థిని నిలబెడుతుందేమో. కమ్యూనిస్టులు ఆయన తక్కువయ్యకు పెడతారేమో!

చిత్రజగత్

మా మద్రాసు సినీవిలేఖరి 'చిత్రశర్మ'

సమీక్ష

సదాశివబ్రహ్మంగారి చిత్రకథాకాలక్షేపం

కన్నకొడుకు

"నాగపాము, రెండుజడలపిల్ల" వగైరాలు కొన్నిటికి కలా పోగా పోల్చుకోలేము.

అలాగే మిథ్యావాదాన్ని బలపరిచే వాటిలో "ఆడపిల్లఃదుము, అవకాశవాది నిశ్చితాభిప్రాయము" ముఖ్యమైనవని కొందరంటారు.

అటు కలా పోగా లేకపోగా యిటు మిథ్యావాదానికి ప్రబలమైన ఉదాహరణ తెలుగు సినిమాకథ. ఆ తెలుగు సినిమాకథ నాట్యంలో రాటుదేలి దీటుగా పెద్దగలిగిన వారిలో అగ్రగణ్యుడు శ్రీ వెంపటి సదాశివ బ్రహ్మం. రంగంలో ఆయనగారిపేరు కథాశివబ్రహ్మం.

ఆయన మధ్యలో కల్పించుకుని కలాపోగా తారుమారుచేసి సృష్టించిన (బ్రహ్మంకథ!) కథ కె. పి. ఆర్ట్‌వారి 'కన్నకొడుకు' తెలుగు దేశంలో కాలక్షేపానికి నిక్షేపంలా ఉపదనిపించుకుని మరీ నడుస్తున్నది.

మాటిమాటికీ మాటలు, మాటమాటకీ పాటలూ, పాటపాటకీ ఆటలూ, పద్యాలూ చేటుకేగే ఈ కథ (రహిత) చిత్రానికి కథ చెప్పాలనుకోవడం పిచ్చితనం. "తిరిరియినుమున" పద్యం జ్ఞాపకం ఉంటే ఆపని ఎవ్వరూ చెయ్యరు. స్థూలంగా నాలుగు మాటల్లో కథయిది.

గంగన్న, విస్సన్న అనే ప్రాణస్నేహితులు యిద్దరు ఎగుమతి వ్యాపారంలో కలిసి కట్టుగా గుట్టుగా లక్షలార్జిస్తారు. విస్సన్న కొడుకు ఆనంద్ పర్యవేక్షా ప్రవృత్తుడు. హత్యలు, తాగుడు, జూదం, స్త్రీ వినోదం, బల్లకింద చేతులు, చీకటి మార్కెట్లూ అతనికి డిగ్రీలు. అతను ఈ వ్యాపారసంస్థలో ముఖ్యోద్యోగి. ఇతని పైన మెరిగిన గంగన్న మాటప్రకారం తంబిడ్డను ఆనంద్ కిచ్చి వివాహం చేయడు. ఆదేసందర్భంలో విస్సన్నకు అతని కొడుకు చేసిన దుష్కృత్యాలను చెబుతున్న గంగన్నను హతమార్చాలని వచ్చిన ఆనంద్ పొరపాటున తన తండ్రినే హత్యచేస్తాడు. పారిపోతాడు. హత్యచేసిన రివాల్వరు బావిలో పారేస్తాడు.

అదేసమయానికి విస్సన్న హత్యజరిగిన చోటికివచ్చిన గంగన్న కొడుకు డాక్టర్ మోహన్—తన తండ్రి ఈ హత్యకు కారకుడని భ్రమపడి, భయపడి, ఆనేరం తండ్రిమీద పడిపోతుందనే భయంకొద్దీ తన చెల్లెలు శారద, బావ ఇన్‌స్పెక్టర్ కుమార్ చూస్తుండగా తనే హంతకుడయినట్లు "సినిమాటిక్"గా పారిపోతాడు. (అది అసలు పారిపోవడం కాదని స్వభావోక్తి!) ఇలా పారిపోయి పార్వతి అనే పుష్పలావిక (కేడిక) చరణం పట్టి కరుణా వీడి ఆమె యింట తలదాచుకుని క్రమంగా పంపు దోచుకుని దారాపు అరదజను గీత, యూరగీత పద్యాలులిలమీదుగా అజ్ఞాతవాసం చేస్తాడు. కానిపోని దొంగతనాలు పైన వేసుకుంటే తమ్మని పన్నికేలు తప్పవనిపిస్తాడు మోహన్.

చివరకు పరమ చప్పగా కథ కంచికిపోయే వరకు 'సస్పెన్సు' చిక్కగా మాత్రం పోషించారు. కాగా కథ పన్నికేలు ఈ చిత్రంలో అద్భుతంగా కడు చక్కగా ఉద్వేగ భరితంగా చిత్రీకరించారు. దర్శకుడు ప్రకాశరావు సుకృతమైన క్లయిమాక్స్ ("ఆలు మగలు" కూడా) చిత్రణలో తన ముద్రవేసుకున్నారు. (క్లయిమాక్స్‌కూడా కథనదచినంత సేపు ఉండటం గమనించదగినది!!)

నటీనటులందరూ బాగానే నటించినా దేవిక, జగ్గయ్యలకు ప్రథమ తాంబూలం తప్పదు. ప్రణయ పన్నికేలలో దేవిక చక్కగా రాణించింది. దినికి డిని బట్టి ఊహించినంత గొప్పగా లేదు సంగీతం—కేవలం చప్పగానూ లేదు. అన్ని పాటలూ మొత్తం మీద బాగున్నాయి. సంగీత దర్శకుడు శ్రీ ఎస్. పి. కోదండపాణి.

హాస్యం అంటే ఈచిత్రం చూసిన తర్వాత రోతపుట్టకపోతే విశేషమే!

కాగా ప్రణయ పన్నికేలలో ఒకచోట ప్యాసివ్ సౌందర్యం చిత్రించే జగ్గయ్య పద్యాలు వ్యాఖ్యాలు ఆపడంలో సందేహం లేదు. సంస్కారి అయిన కొంగర జగ్గయ్య కలంపడితే ఫలం దక్కకపోయినా ఫలితం చాలా ఉంటుంది.

ఛాయ సత్యనారాయణ, కళ అణ్ణామలై, మేకప్ భద్రయ్య నిర్వహించిన ఈ చిత్రానికి మాటలూ పాటలూ శ్రీ రామ్‌చంద్. నిర్మాతలు కె. ప్రభాకరం, యు. యస్. బాబు చాలా శ్రమలకోర్చి నిర్మించారు ఈ చిత్రం.

——

చిత్ర *** లోకాభిరామాయణం

'మంచి సాంఘికం ఎందుకు తీయరాదు?'

... ...

'విజయ పౌరాణికాలు ఎవరికి కావాలి?'

... ...

'ధరణీవార్లు భలే వాళ్లు — ఎటువంటి పిక్చర్ తీశారో... అదీ పిక్చరంటే! మీరూ అలాటి మంచి పిక్చర్ తీయరాదా?'

... ...

'ఇప్పుడెవరికి కావాలండీ 'దక్షయజ్ఞ'?'

... ...

ఇన్ని ప్రశ్నలు... యిలాంటివే మరికొన్ని బాణాలు యిటీవల యువ చిత్రనిర్మాత కడారు వెంకటేశ్వరరావును 'ఢీ'కొన్నాయి. ఆప్రశ్నలకే సమాధానాలంటూయిస్తే మనం జయించలేమనుకున్న ఆ సినీ'ఢీ'మంతుడు మళ్లీ ఎదురుప్రశ్నలు శరపరంపరగా కురిపించాడు. ఆ ప్రశ్నల్లోనే అతని సమాధానాలు ఉన్నాయి. ఆ ప్రశ్నలకు అతని 'సమాధాన ప్రశ్నలు' అక్షరాలా ఇవి...

"మంచి సాంఘికం అంటే ఏమిటండీ? మేముసంతోషించేదా మీరు సంతోషించేదా? అసలు ఆ 'మంచి'కి అర్థమేమిటో చెప్పండి? సాంఘికంటేనే లాభంటేనివారెవరు? మీరు నే 'మంచి' సాంఘికం ఎంతమందికి అన్నం పెట్టింది? తన కడుపునిండి నిలబడిందా ఎందరు? సాంఘికంలో 'మంచి'కి డబ్బు యిచ్చేవారెందరు? ఆ యిచ్చేదెంత? నిర్మాత పంచప్రాణాల్లో (ఖర్చయిపోగా) ఎన్ని ప్రాణాలు తిరిగి అతనికి సాంఘికం వాపస్ చేస్తుంది? లాభంమాటేమిటి? 'మంచి' కోసం నష్టపడగల వాళ్లెవరు? మీరు పడతారా? మమ్మల్ని పడమని మీరు అనగలుగుతారా? లాభంకోసం అందులో కీర్తికలుపుతే 'మంచి' పోతుందికదా? అటు 'లాభం' ఇటు 'కీర్తి లాభం' రెంటికీ చెడ్డరేవడు కమ్మంటారా?

"ప్రజలకక్కరలేనిది పౌరాణికమా? సాంఘికమా? అయితేమరి పౌరాణికం ఏదయినా గ్యారంటీగా విజయవంతంకావడానికి సాంఘికం అలాకాలేక పోవడానికి కారణం ఏమిటో సెలవిస్తారా? 'విజయ' పౌరాణికాలు" అని సెలవిచ్చారే? అవేమరి నీళ్ళు పుడుతున్నాయి. వెయ్యేళ్ళ్ళభవంలో వర్ధిల్లగలిగేది పురాణకథాచిత్రమే, కాదంటారా!"

ఇన్ని ప్రశ్నలూ వేసి "సాంఘికం తీయమనడం చిత్ర సముద్రంలోకి నువ్వు దిగి నాకు లోతు తెలుపమనడం వంటిదని సలహాచెప్పే వారేగాని తోడుదిగేవారు లేరని కడారు వెంకటేశ్వరరావుఅన్నారు. 'అన్న-తమ్ముడు', 'ధర్మవిజయం' చిత్రాలు నిర్మించిన వెంకటేశ్వరరావు యిప్పుడు పౌరాణికం ఒకటి ప్రారంభించాడు. రచన ఆరుద్ర.

"చెప్పేవి సినీరంగనీతులూ దూరేవి డబ్బింగ్ గుడిసెలూ"

కళాకారులమంటూ కళపేర వ్యాపారం చేసి కాసులు కొంటున్నారు సినీలోకులు. విజయోస్తు!

కాని చేసేపని చెప్పకుండా చెయ్యాలి పనిని కీర్తిస్తూ ఆదర్శం అంటూ పాటలు పాడుతూ లోలోపల దానికే పోటులు పొడుస్తున్నాడే చిత్ర మహస్తత్వాలు కొన్ని రంగంలో ఉన్నాయి.

అంతదాకా ఎందుకు తరవాపన గిట్టదని కబుర్లుచెప్పే ఒక సుప్రసిద్ధ కథారచయిత తరకాయించి పరకథల సారం తాగి తెరకథలు వ్రాసేస్తున్నారు.

'డబ్బింగ్' సినిమాలు తోలుబొమ్మలాటలనీ, 'ఎక్కిమోసి గోంగూర తినడంలో సహజత్వం' లాటిదనీ వెక్కిరించే తెరకవి ఒకాయన డబ్బింగు చిత్రాలకుతప్ప కలం పట్టడు, కట్టలేడు.

అలాగే భస్త్రీ చచ్చాంగానీ 'డబ్బింగ్' మనకేల?' అనే చిత్రనిర్మాత తమ్ముడిపేర, బావమరిదిపేర డబ్బింగ్ చిత్రాలు తీసి పుండాకున్నారు అతని గోత్రీకులు ఇంకావున్నారు.

మరీవీరు 'డబ్బింగ్'ను నిరసిస్తూ తెలుగు అభిమానం అంటూ సినీరంగనీతులు చెప్పడం ఎందుకు? ఆత్మవంచన చేసుకుంటూ డబ్బింగ్ గుడిసెలలో దూరడం ఎందుకని?

చిత్ర 'ప్రపంచజ్ఞానం' లేకుండాఉన్నారు లోకులు—అదే వారివిజయానికి కారణం.

సరదాశరధి

మిత్రుడు దాశరథి సరదామనిషి. శరధి అంటే సముద్రం కనుక 'సరదాశరధి' అంటారు అయినవాళ్లు. చిత్రలోకంలో 'సినారె' (సి. నారాయణరెడ్డి) కాలు పెట్టాడు. ఎన్. ఎ. టి. వారి 'గులేబకావళి' చిత్రానికి ఆయన చిక్కని పాలపాటలు వ్రాశాడు. ఇప్పుడు కవితాపయోనిధి దాశరథి కూడా సినీలోకంలోకి ప్రవేశిస్తున్నాడు. రవిశాగిత్రా వారి "దేశమంటే మట్టికాదోయ్" లోను, అన్నపూర్ణా వారి 'వాగ్దానం'లోనూ అతను పాటలు రచిస్తున్నాడు.

దాశరథి కృష్ణమాచార్యులు పదమూడవ ఏటినుంచీ అనర్గళంగా గళంవిప్పిన గిజిగాడు పిట్ట. రాటుదేలి కోకిలమై, నిజాంప్రభువు గుండెల్లో వ్యాకులమై "నా తెలంగాణ కోటిరత్నాలవీణ" అంటూ మహోంద్రోదయం కోసం తపించిన కవిమనీషి.

ఇకనిరాక సినీలోక రచనా వ్యవసాయానికి ఒక ఏరువాక.

దాశరథి, నారాయణరెడ్డిగార్ల రాకతో కావ్యకుసుమ సౌరభాలు, ఉదాత్తత చిత్ర కవిత్వానికి అబ్బుతాయని అభిజ్ఞుల ఆశాభావం. తథాస్తు!

——

ప్రకటన

నెల్లూరుతాలూకా, కల్లిపాడు గ్రామము లోని 2-వబిట్టు, 16-వ ఖండంలో పట్టా నెం 193 రు గల మాగాణి యం 2-14 ట్లు మా కుటుంబమునకు సంబంధించినదై మా ముగ్గురు సోదరులకును నాయంటు ఆస్తిగానున్నది. ప్రస్తుతము మాఅన్న కేసరి విశ్వనాథం సదరు ఆస్తిని సొంతమని చెప్పి, మా అంగీకారము లేకుండా అన్యాక్రాంతము చేయదలచినట్లు తెలియుచున్నది. కాబట్టి వారివల్ల ఎవరుగాని విక్రయము, లేదా తాకట్టు పొందినచో చెల్లదనియు, అట్టి కరాధీనములు మా 2/3 వంతుల హక్కును భంగకలుగజాలవనియు తెలియచేయడమయినది.

కేసరి వెంకటకృష్ణమూర్తి.
కేసరి సుందరరామశర్మ.
కావలి, 17-7-61.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. Cs. 531 of 59. E. P. 352 of 60.

రేణింగి శేషయ్య ... —వాది.
షేకు ఖాదరుబి వగైరాలు —ప్రతివాదులు.

వేలం ప్రకటన:- యీ నెంబరున ప్రతివాదులు తా॥ బి-షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టులో 24-7-1961 తేదిన బహిరంగ మయిన వేలము జరుగబడును.

బి-షెడ్యూలు:- నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకాలో చేరిన, తాటిపర్తి గ్రామములో పూరియిల్లు—ఖాళీస్థలమునకు హద్దులు: [తూ-ద-ఉ] రాజవీధి [ప] షేక్ మీరా సాహెబు వగైరాలయిల్లు. ఇందులో 2 అంకణములు పూరియిల్లు, 2 అంకణములు వంటయిల్లు, యిందుకు సంబంధించిన ఖాళీస్థలము. దక్షిణపుకట్టు, పడమర షుమారు 20 అంకణములు. సర్కారుపాట రూ. 3400/- లు.

—కె. శంకరం - వాదిఅడ్వకేటు.

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు 191/1958. ఇ. పి. 7/1961.

కనుపులేటి వెంకటసుబ్బయ్య —డి. హో.
బద్దిపూడి పోలమ్మ —జెడ్జిమెంటు డెటర్.

ఈ నెంబరు జె. డి. తా॥ యీక్రింద ఆస్తిని యీ నెంబరు అడుగూనం బాకీ నిమిత్తం పై కోర్టువారివలన 14-8-1961 తేది పగలు 11 గంటలనుంచి వేలము జరుపబడును.

నెల్లూరు రి. డి. ఇలాకా కావలి సబ్ రిజిస్ట్రారులో చేరిన, కావలి తా॥ మద్దంగిదిబ్బ గ్రామంలోని కోరుమెట్ట సర్వే నెం 16 రు మామిడితోట యం. 0-35 ట్లుకు హద్దులు:- [తూ] మక్లపాటి అంకమ్మ స్థలం [ద-ఉ] డొంక [ప] యాదాల కాశయ్య మామిడితోట. యీ హద్దులలోని 9 మామిడిచెట్లు, షుమారు 40 తాటిచెట్లు, 4 చింతచెట్లు, ఇతర నానాజాతి వృక్షముల మామూలు హక్కుతో సహా. సర్కారుపాట రూ. 250/- లు.

—వి. సుందరేశం - డి. హో. ప్లీడరు.

విరూరు పంచాయతీ
టెండరు నోటీసు
* * *

ఆత్మకూరు తాలూకా, విరూరు పంచాయతీ పరిధిలో పశువులపేట ఫాయిఖానా అభివృద్ధి చేయుటకు పంచాయతీ ప్రెసిడెంటు గారిచే 4–8–1961 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. సదరు తేదీన 4.30 గంటలకు టెండర్లు పరిశీలించబడును. మిగత వివరములు: ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనివివరము:–

(1) పశువులపేట ఫాయిఖానాదొడ్డి అభివృద్ధి చేయుటకు యస్టిమేటు మొత్తము రూ. 1900/- లు. టెండరు డిపాజిట్టు మొత్తము రూ. 95/- లు.

—కొల్లి పిచ్చిరెడ్డి,
ప్రెసిడెంటు.

ఒంగోలు డి. ము. కోర్టులో
S. C. 391 of 60 E. P. 160 of 61

బెజవాడ వెంకటేశ్వర్లు —వాది

బెజవాడ వెంకటసుబ్బయ్య —ప్రతివాది

వాదికర్ఫున దాఖలు చేసుకున్న పెద్యూలు:–

నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను ఒంగోలు సబ్ రిజిస్ట్రారు కొప్పోలు గ్రామంలోని నెం. 345 రు గల పట్టాదాఖలా సర్వే నెం. 509/2 రు యె 14–60 ట్లులో ప్రతివాదికి వాక్కు అవిభక్తంగల యె 0–60 ట్లు భూమికి హద్దులు:– [తూ] మన్నె వెంకటసుబ్బయ్య భూమి [ద] బెజవాడ సుబ్బయ్య భూమి [ప] డొంక పోరంబోకు [ఉ] మన్నె కోటయ్య వగైరాల భూమి. ఈ హద్దులలోని యె 0–60 ట్లు గల మెరక భూమి మాత్రం:– శిస్తు రూ. 0–50 న. పైసలు. సర్కారుపాట రూ. 500/- లు. వేలంవాయిదా 22–8–61 ఫైనల్ హియరింగు 29–8–61.

–బెజవాడ పిచ్చయ్యచౌదరి, వాదిఅడ్వకేటు

రేపల్లె డి॥ ము॥ కోర్టులో
O. S. 258 of 60. E. P. 24 of 61.

నిమ్మగడ్డ గోపాలకృష్ణయ్య —వాది.

బోయినపల్లి వెంకటసత్యనారాయణ ... —ప్రతివాది.

గుంటూరు డి. రేపల్లె సబ్ డి. యిలాకా ఏటేటిపాలెం గ్రామము తా॥ ప్రతివాది తా॥ జప్తుఅయి యేలము కావలసిన స్థిరాస్థివివరం:–

(1) పట్టా నెం 225 రు, డి. నెం 371/5 రు యె 4–17 ట్లలోని రూ. 14–10–0 లు శిస్తుగల యె 2–09 ట్లు మాగాణిభూమికి హద్దులు: [తూ] బోయినపల్లి వ్యరాజ్యరావు [ద] బోయినపల్లి నూరయ్యవగైరా [ప] బోయినపల్లి పిచ్చయ్య [ఉ] బోయినపల్లి వెంకటసత్యనారాయణ తాలూకు. యీ నాలుగు హద్దుల మధ్య యె 2–09 ట్లు గల మాగాణి భూమి. ఆస్యాక్రాంతములకు లోబడి సర్కారుపాట రూ. 6000/- లు.

పరా:– 11–9–58 తేదిన రు. 1000/- లకు వ్యవసాయదారులలోను అప్పిచ్చిందలోను అర్జరు నెం 3/58 రు సం॥రం 1–కి 100–కి రూ. 5½ లు వడ్డీ చొప్పున అయ్యే అసలు ఫాయిదాలు వాయిదా 1–కి రూ. 132–66 న. పై. చొ॥ 10 సం॥ల వాయిదాలమీద 1369 ఫసలీ ప్రారంభముతో చెల్లించుటలాగున ప్రతివాది గవర్నమెంటువారికి వ్రాసిచ్చిన జామీను బాండుకు లోబడి వేలంకావలెను. యేలము వాయిదా 7–8–61 తే.

—గద్దె మాధవరావు బి. యల్. అడ్వకేటు.

★ ఎలక్షన్ సన్నాహాలు ★

(4-వ పేజీ కొరవ)

కేవలం సీట్లలోనేమే ఎన్నికల ఒప్పందం లేకుంటే అలెసువారి ఉపయోగమేమీవుండదనీ, ఎన్నికల అనంతరం వారంతా కలిసి కట్టుగా వ్యవహరించి, అవకాశం ఏర్పడినప్పుడు అధికారాన్ని స్వీకరించడానికి సంసిద్ధంగా వుండాలని శ్రీ విశ్వనాథంగారు అన్నారు. ప్రతిపక్షాలన్నీ అంగీకృతమైన ఒక కార్యక్రమంపై ఏకంకావచ్చుననీ, యీ సందర్భంలో ఆయాపార్టీలు తమ కార్యక్రమాల్లోని తీవ్రమైన అంశాలను తగ్గించుకోవలసి వుంటుందని శ్రీ విశ్వనాథంగారు చెప్పారు.

బెంగాల్‌లో సీట్లపంపకంలో అతివాదులమధ్య భేదాభిప్రాయాలు

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌తో పోటీకి తలపడడానికి కమ్యూనిస్టుపార్టీమరో ఏడు అతివాదపక్షాలు ఐక్యసంఘటనగా ఏర్పడినవి. అందులో ప్రజాసోషలిస్టుపార్టీ చేరలేదు. కాని వామపక్షాలమధ్య, సీట్లపంపకంలో తగాదాలువచ్చి, సంక్షోభం ఏర్పడింది. ఈ ఐక్య సంఘటనలోని ప్రతిపార్టీ సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు సంపాదించాలని ప్రయత్నిస్తున్నందునే భేదాభిప్రాయాలేర్పడినవి.

ప. బెంగాలు శాసనసభ 252 స్థానాలలో ఒక్క కమ్యూనిస్టుపార్టీయే 140 స్థానాలు పోటీచేయాలనీ, ఐక్యసంఘటనలోని యితర వామపక్షాలన్నిటికీకలిపి 30 స్థానాలు వదలాలని కోరుతున్నదట. ఐక్యసంఘటన పోటీచేసే 170 స్థానాలలో, ఫార్వర్డుబ్లాకు 82 స్థానాలు, రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ 60 స్థానాలు, సోషలిస్టు యూనిటీసెంటర్ 17 స్థానాలు, రెవల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ 13 స్థానాలు కోరుతున్నవట. అందువల్ల త్వరలో యీ పార్టీలమధ్య సీట్లపంపకంలో ఏకాభిప్రాయం కుదిరే సూచనలు కనుపించడంలేదు. సీట్ల పంపకంలోనేకాదు, ఆశయంలోకూడ వామపక్షాలమధ్య అభిప్రాయభేదా లున్నవట. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుచేయాలనేది కమ్యూనిస్టుపార్టీ ఆశయంకాగా, ఇతర వామపక్షాలు ప్రతిపక్షంగా వ్యవహరించాలని కోరుతున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో సంరంభం

ఎన్నికలకు యింకా ఏడు నెలల వ్యవధివున్నా, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలప్రచారం యిప్పటికే ప్రారంభమైనది. ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కళ్లంరాజుగారు ఎన్నికలప్రచారాన్ని ప్రారంభిస్తూ ప్రకటన చేశారు. కాంగ్రెస్ ఎన్నికలనిధికి విరివిగా విరాళాలివ్వమని కోరుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యధికసంఖ్యాక ప్రజలు కాంగ్రెస్ పక్షంగానే వున్నట్లూ, ఇతరపార్టీలేవీ సగం సీట్లయినా పెట్టలేవనిచెప్తూ, కావున ప్రజ అందరూ కాంగ్రెస్‌నే బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

రు. 15 లక్షల కాంగ్రెస్ ఎన్నికలనిధిని వసూలుచేయబోతున్నట్లుగా, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి వెల్లడించారు. ఈ మొత్తంలో కాంగ్రెస్ టిక్కెట్లకోసం దరఖాస్తులుచేసే అభ్యర్థులనుండి వసూలుకాబడే రు. 5 లక్షలుకూడా చేరివున్నవట.

ఈవారం జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సమావేశంలో గతసార్వత్రికంలో కాంగ్రెసు ఓడిన 47 స్థానాలలో 30 స్థానాలకు అభ్యర్థుల నిర్ణయంలో ఆంగీకారం కుదిరినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం 151 శాసనసభ నియోజకవర్గాలు, 23 లోకసభ నియోజకవర్గాలనుండి మాత్రమే ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘం జులై 31 తేది ఆఖరుకు దరఖాస్తులను కోరివుంది. ఏకసభ్య నియోజకవర్గాలుగా మారే ద్విసభ్య నియోజకవర్గాలకు సంబంధించి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఆగస్టు 7 లోగా దరఖాస్తులను పిలుస్తారట. ఆగస్టు 15 నుండి ఆ నెలాఖరువరకు ఎన్నికలసంఘం సభ్యులు జిల్లాలలో పర్యటిస్తారట.

పై నియోజకవర్గాల విభజనకు సంబంధించి ఎన్నికల కమిషను చేసిన ప్రతిపాదనలపై వచ్చిన అభ్యంతరాలను యీ నెల 21 తేది కమిషను హైదరాబాద్ సచివాలయంలో పరిశీలిస్తుంది. త్వరలోనే ఎలక్షన్ కమిషన్ నిర్ణయాలు వెలువడుతాయి.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ పరిపాలనా వ్యవహార, పట్టణాభివృద్ధి, అటవీశాఖా మాత్యులు శ్రీ యం. నరసింగరావు, వచ్చే జనరల్ ఎన్నికలలో శాసనసభకుగాని, లోక్‌సభకుగాని పోటీచేయ దలచుకోలేదని ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లోఆయాజిల్లాలలోకూడ ఎన్నికల సంరంభం ఆరంభమైంది. శ్రీకాకుళం జిల్లాలో 20 శాసనసభ స్థానాలకు, మూడు పార్లమెంటుసీట్లకు ఆ జిల్లా స్వతంత్రపార్టీ పోటీచేయ నిశ్చయించింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని 16 అసెంబ్లీస్థానాలలో 9, ఒక పార్లమెంటు సీటుకు; తూర్పు గోదావరి జిల్లాలోని 22 అసెంబ్లీస్థానాలలో 12, రెండు పార్లమెంటు సీట్లకు; వరంగల్ జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాలలో 9 కి పోటీచేయాలని ఆయాజిల్లాల కమ్యూనిస్టుపార్టీ కౌన్సిళ్లు తీర్మానించాయి.

*** పల్లెలు ***

(5-వ పేజీ కొరవ)

ఇ. ఓ. శ్రీ రాజారెడ్డి గ్రామసేవకుడు కాంతారావు ప్రభృతులు పుకన్యసించారు. ఇలాంటి గ్రామాభ్యుదయ కార్యాలలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి పుత్సాహపూరితమైన కృషి అభినందనీయం.

—పౌరుడు.

అక్కరపాక అధ్యక్షుడు

పంచాయతీ అధ్యక్షుడు పేదవాడైనా, గ్రామ సౌకర్యాల విషయంలో అత్యంత శ్రద్ధాసక్తులతో పనిచేయడం ప్రశంసించదగిన విషయం. టెంకెకోడునుండి అక్కరపాకకు, అక్కరపాకనుండి హరిజన పాళెమునకు శ్రమదానంతో రోడ్లు వేయించాడు. హరిజనపాళెం తోసహా గ్రామంలో లైట్లు వేయించాడు. రేడియో పెట్టించాడు. ప్రతిఅధ్యక్షుడు యీ విధంగా శ్రద్ధవహిస్తే గ్రామాభ్యుదయం అనతికాలంలో సాధ్యంగదా!

—యం. రామలింగం.

గునుపాడు మిడిలిస్కూలు

పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారి కృషిమూలంగా, స్థానిక రైతుల వదాన్యతమూలంగా మా గ్రామంలో మిడిలిస్కూలు స్థాపించబడి. 13 తేదీ పెండటి హారం ప్రవేశపరీక్షలుకూడా జరిగినవి. హెడ్మాస్టరుగా కోట హైస్కూలుటీచరు శ్రీ అమంచర్ల సుబ్బారావుగారు నియమింపబడినారు. పాఠశాల స్థాపనతో మా గ్రామానికేగాక, చుట్టుపట్ల పరిగ్రామాలకు విద్యాసౌకర్యం కల్పించిన పరిషత్తువారికి, శ్రీ చంద్రశేఖర రెడ్డిగారికి, దాతలకు మా కృతజ్ఞతాభివందనము.

స్కూలుకు శ్రీ యూ రు లు కోడూరుపూడి నారాయణరెడ్డి, నాకాటి పుట్టారెడ్డి, సన్నారెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారిలు తలా రూ 1000 లు; శ్రీ దువ్వూరు సుబ్బరాఘవరెడ్డి (తిమ్మారెడ్డిగారు) రూ 516 లు; శ్రీయుతులు చిలకపాటి వరదాచార్యులు, మద్దా జయరామరెడ్డి, కమన్నూరుపూడి పెద్దవీరాస్వామిశెట్టి బ్రదర్సు తలా రూ 500 లు విరాళమలిచ్చారు. ఔదార్యవంతులైన ఇతరదాతలు, వాగ్దానంచేసిన పెద్దలు త్వరలో తమ దాతృత్వమును ప్రకటించి స్కూలు భవన నిర్మాణానికి తోడ్పడమివ్వవలసిందిగా కోరుతున్నాను.

—వి. సుబ్బరామరెడ్డి.

నాగులపాడు అగ్నిప్రమాదం

ఆత్మకూరుకు ఆరుమైళ్ళ దూరానవున్న నాగులపాడు 4 తేది రాత్రి అగ్నిప్రమాదానికి గురియై, 60 యిండ్లు కాలి, 40 వేల రూపాయల నష్టం జరిగింది. సమితి అధ్యక్షుడు, బి. డి. ఓ., తాసిల్దారుగారలు వెంటనే ఆ గ్రామంపోయి విచారించి, 3 పుట్ల ధాన్యం వసూలుచేసి కట్టుగుడ్డలతో నిస్సహాయులుగా చెట్లక్రింద వున్న కుటుంబాలవారికి పంచిపెట్టారు. సమితివారు కుటుంబానికి రూ 10 ల వంతున, తాసిల్దారు రూ 15 లు వంతున 55 కుటుంబాలకు సహాయంచేశారు. గృహనిర్మాణ పరికరాలనుకూడా యిప్పించారు.

—ఓ. వి.

రాపూరు సానుభూతి

రాపూరు, దాగణం, సైదాపురంఫిర్కాల పంచాయతీ అధ్యక్షులు, 13 తేది డిప్యూటి పంచాయతీఆఫీసరు శ్రీ క. దేవదాసుగారి అధ్యక్షతన సమావేశమై, జిల్లాబోర్డు సభ్యుడుగ, ఉపాధ్యక్షుడుగా, కాలాకాకుయెంతో సేవచేసిన శ్రీ దేగా రామరెడ్డిగారి మరణానికి విచారాన్ని వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించబడింది. గ్రిద్దలూరు పెద్దరైతు, మాజీ పంచాయతీఅధ్యక్షుడు శ్రీ నల్లూరు వెంకటసుబ్బారెడ్డి మరణానికి చింతిస్తూ, సానుభూతి తెల్పుతూకూడా తీర్మానం గావించబడింది.

—ఎన్. నరసారెడ్డి.

కోలగట్ల పంచాయతీ

పంచాయతీ నూతనభవన ప్రారంభోత్సవం 13 తేది కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణచే గావించబడింది. శాసనసభ్యుడు శ్రీ అనంతజీవరెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ గంగవరపు తిరుపతినాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. మోహన్, బి. డి. ఓ. శ్రీ క. శ్రీనివాసరావు, పరిషత్తు కార్యదర్శి శ్రీ మల్లికార్జునంగారలు రామకృష్ణగారి చల్లనిపాలనను గూర్చి ముచ్చటించిరి. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ కండ్లూరు వెంకటసుబ్బారెడ్డి పంచాయతీ కార్యకలాపాలను సమీక్షించారు. నెల్లూరు మండలీయులు తనకల్లచూపిన గౌరవాభిమానాలు తానెన్నటవున్నా మరపురానివన్నారు శ్రీ రామకృష్ణ. సభానంతరం జడిపిల్లల సైన్సు ప్రదర్శనలు జరిగాయి. ఆహూతులందరికి పంచాయతీఅధ్యక్షుడు విందుచేశారు.

—కి. సుందరబాలయ్య.

వెంకటగిరి డాక్టరు

వీరినిగూర్చి ఐదింటికపత్రంలో వివరించాల్సిన పనికి పోయినట్లుంది. డి. యం. ఓ. గారు ఆజేమిటో వెంటనే విచారించడం అవసరం.

★ ఇతర జిల్లాలు ★

(5-వ పేజీ తరువాయి)

అనావృష్టికి సుమారు 18 గ్రామాలలో మెట్ట భూములకు 1370 ఎకరాలకు రాష్ట్రప్రభుత్వం శిస్తురెమిషన్ యిచ్చింది.

* * *

గుంటూరు పట్టణం అభివృద్ధికి సుమారు రు 10 లక్షల ఖర్చుగాగల వివిధ కార్యక్రమాలు అమలు జరుగుతున్నవి. అందులో పురపాలక సంఘ ఆఫీసు భవనం, బ్రాడీపేటలో పేదల గృహనిర్మాణం, పాత గుంటూరులో పేదల గృహనిర్మాణ పథకం, ఏకాదిశాలల అభివృద్ధి, మూరగాయల మార్కెట్‌లో ఫలహారశాల, బ్రాడీపేటలో రోడ్డువంతెన నిర్మాణం, బ్రాడీపేటలో మున్సిపల్ ఎలిమెంటరీపాఠశాల భవనం వగైరాలు ముఖ్యమైనవి. వర్షాలానికి సిమెంటు వప్లయి గానందున పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని గుంటూరు మున్సిపాలిటీ స్పెషలాఫీసరు వెల్లడిచేశారు.

* * *

ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో బి. ఇ. డి కోర్సు యీ సంవత్సరంకూడ నిర్వహించటానికి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు కొన్ని షరత్తులతో తాత్కాలికంగా అనుమతిచ్చారు. కనీసం యీ సంవత్సరాంతానికైనా విశ్వవిద్యాలయం విధించిన షరత్తు-కాలేజి పాలకవర్గంలో విశ్వవిద్యాలయం ప్రతినిధులనిద్దరిని నియమించాలని-ఏ. సి. కాలేజివారు అంగీకరించవలసి వుంటుంది. ఈ షరతును కాలేజి పాలకవర్గం యింతవరకు అంగీకరించనందున విశ్వవిద్యాలయంవారు మొదట అనుమతినివ్వలేదు. బి. ఇడి. కోర్సుకు దరఖాస్తు పెట్టుకొనివున్న 600 మంది విద్యార్థులకు అసౌకర్యం కలగకుండ వుండటంకై విశ్వవిద్యాలయంవారు పై విధంగా నిశ్చయించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రత్యేకాధికారి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణాధికారిగా, ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహాగారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించబోతున్నది.

ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ సి. యం. త్రివేది గతవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రదేశానికి వెళ్ళివచ్చారు.

ఒంగోలు వార్తలు

భారతరాజధానిలోని పశువుల కొనుగోలు జాతీయసంఘంవారు పంపిన బ్రెజిల్ ప్రతినిధి వర్గం ఒంగోలు తాలూకాలోని దొడ్డవరప్పాడు, అమ్మనబ్రోలు కీలక గ్రామాలలో యీ నెల 5 నుండి 11 తేదివరకు పర్యటించి రు. 30 వేలు ఖరీదుచేసే ఆవులను, ఆబోతులను కొన్నారు. వీటిని బ్రెజిల్ దేశానికి పంపిస్తారట. వీటిలో తొమ్మిది ఆబోతులను ఒక్కొక్కటి రు. 1300 నుండి రు. 2200 వరకు ధరపెట్టి కొన్నారు. 17 ఆవులకు రు. 700 నుండి రు. 1400 వరకు ధర చెల్లించారు.

పై సంఘం ఆధ్వర్యాన ముమ్ముందు విదేశాల ఎగుమతికి గోగణముల కొనుగోలు జరుగుతుందని, కేంద్ర వ్యవసాయోద్యోగి శ్రీ లేక్‌పాల్ చెప్పారు.

* * *

ఈ నెల 10 వ తేదిన ఒంగోలుతాలూకా మద్దిపాడులో హైయ్యర్ సెకండరీ పాఠశాల మాతృభవనాలకు, గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేదూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి స్వర్గీయ కడియాల యాకాదయ్య కుటుంబం వారు రు. 25 వేలు, గ్రామస్థులు రు. 25 వేలు విరాళాలు యిచ్చారు. ఈ పాఠశాలకు కడియాల యాకాదయ్యపేరు పెట్టబడింది. ఈ సందర్భంలో శ్రీ జి. ఆదినారాయణయ్యగారు, యాకాదయ్య రూపకటాన్ని ఆవిష్కరించారు.

చిత్తూరులో కొత్త కళాశాల

చిత్తూరులో కళాశాల స్థాపనకు చిత్తూరు పుర ప్రముఖులు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. కడప ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాలు శ్రీ వై. విశ్వనాథంగారిని, చిత్తూరు కాలేజి ప్రిన్సిపాలుగా ప్రభుత్వం నియమించింది. కళాశాల ప్రారంభానికి శ్రీ విశ్వనాథంగారు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. కళాశాల ప్రస్తుతానికి పర్యాటకశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయబడుతుంది. ఈ కళాశాల ప్రారంభానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంనుండి అనుమతి వచ్చిన వెంటనే, వీలైతే ఆగస్టు మొదటివారంలో ప్రారంభించాలని ప్రయత్నిస్తున్నారు. 320మంది విద్యార్థులతో ప్రీ యూనివర్శిటీకోర్సు, 40మందితో బి. ఏ., ఎకనామిక్సు తరగతిని ఏర్పాటు చేస్తారట. ఈ కాలేజి ఏర్పాటుకు అవసరమైన ఖర్చులకు ఎంత సొమ్మునైనా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగావుంది. కాని విద్యాశాఖాధికారినుండి పరాలంలో దరఖాస్తు తమకు చేరలేదనే నెపంతో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారులు, చిత్తూరు కళాశాలకు అనుమతివ్వడానికి ఊటకటాయిస్తున్నారట.

—

ఇదీ లోకవృత్తం

(3-వ పేజీ తరువాయి)

ప్రస్తుతము అవలంబించదగిన సవ్యమైన మార్గమని వాషింగ్‌టన్ ప్రభుత్వాధికార్ల అభిప్రాయము.'

దీనినిబట్టి, బెర్లిన్ సమస్య ఎంతట తేలిపోతుందో (తాత్కాలికంగానైనా) లేక మళ్ళీ కథ అడ్డం తిరుగుతుందో చూడవలసియున్నది.

♦ ♦ ♦

క్రూషేవ్ ప్రసంగంలో ఇంకొక విశేషమున్నది. 'మేము తెలియజేసిన మంచి మంచి సూచనలన్నిటినీ మరుగుపరచి, మేము బెదిరిస్తున్నట్లు లోకానికి తెలియపరచి, ఆ బెదిరింపు నెదుర్కోవడానికి తాము మిలిటరీ సన్నాహం చేస్తున్నామని పాశ్చాత్యులంటున్నారు. మేము ఎన్నడూ, ఎవ్వరినీ బెదిరించలేదు.'

బుజ్జగింపు—బెదిరింపు, ఇవి రష్యానియంతృ ప్రచార సాధనాలు. ఇవి రెండూ ఆయనకు అతి సహజమైనవి. అందువలన ప్రత్యేకంగా తాను బెదిరిస్తున్నట్లు ఎవరైనా అంటే తానే ఆశ్చర్యపడతాడు. తాను మామూలు ధోరణిలో కాస్త గట్టిగా మాట్లాడితే అది బెదిరింపా? ఏమి చోద్యం?

లేకపోతే, కటువుగా భాషిస్తావెందుకయ్యా, బాబూ? అని సన్నిహితులైన కొందరు పత్రికల సంవాదదాతలు కొందరో, ఇద్దరో అడిగితే, 'కావాలని వక్రవర్తన అనిగినే, 'నా మాటే అంత, కొంచెం పెళుసు, అన్యథా భావించరాదు, అందుకై ఆపోహ పడరాదు' అని ఆయన సమాధానమిచ్చేను.

ఎట్లయితేనేమి బెదిరింపులవల్ల కార్యం చేకూరదని రాజ్యముఖ్యులైనవారు తెలుసుకొని వుండడం లోకానికి శ్రేయస్కరమైనది.

క్రూషేవ్ తనకు ప్రియమైన లోకోద్ధారక మంత్రాన్ని తిరిగి ప్రకటించాడు: 'జర్మనీ శాంతిసంధి జరిగి, ఉభయులం చేయి—చేయి కలిపితే, లోకం ఆనందిస్తుంది; ఈ భూమి ది భారమంతా క్రిందపడిపోయినట్లు, హాయిగా ఒకసారి గాలి పీలుస్తుంది' అని నిజమే. కాని ఇప్పటివరకు అది కలగానే వున్నది. ఆ స్వప్నం సఫలంగావడానికి వీలున్నది - కను వద్రకుండి మరింత సౌమ్యంగా పొతే.

—

పంచాంగం

పూర్ణఫలం

ఆషాఢ శుద్ధపూర్ణిమ సంపూర్ణ ఘడియలు గలవుగాన ధాన్యములు పూర్ణముగ ఫలించును.

ప్రమాదములు

1962 ఫిబ్రవరి 22 తేది వరకు గురు శని మకర జలరాశి కలయికవలన నదీసహానదుల ప్రాంతముల ప్రమాదములు యుండగలవు.

వివాహ ముహూర్తములు

జూలై 23, 28 తేదీలు ముహూర్తదినములు.

జులై తిథులు

22 శని	నవమి	ప. 11—8 గం. వ	
23 ఆది	దశమి	ప. 10—44 గం. వ	
24 సోమ	ఏకాదశి	ఉ. 9—52 గం. వ	
25 మంగళ	ద్వాదశి	ఉ. 8—31 గం. వ	
26 బుధ	త్రయోదశి	ఉ. 6—44 గం. వ	
	చతుర్దశి	తె. 4—40 గం. వ	
27 గురు	○పూర్ణిమ	రా. 2—11 గం. వ	
28 శుక్ర	బ॥పాడ్యమి	రా. 11—37 గం. వ	

ఆగస్టు 2 తేది వరకు పుష్యమికార్తె.

-- నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

—

రామచంద్రపురం డి. ము. కోర్టులో

Kakinada D. M. C.

O. S. 320 of 59 E. P. 96 of 61

పాలచర్ల ధర్మరాజు —వాది D. H.

1. కాకర్ల వీరరాఘవులు, 2. కాకర్ల శితారత్నం —ప్రతివాదులు J. D. S.

యీదిగువ షెడ్యూలు దాఖలా యిస్తిహారు దాఖలా ఆస్తి యిస్తిహారు షరతులకలోబడి 14-8-61 తేదిన 11 గంటలు లగాయితు యీలము పాడబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

—: షెడ్యూలు :—

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా దిక్కవోలు సబ్ డి॥లో చేరిన గ్రామం తా॥ 2 వ ప్రతివాదితాలూకు భూమి దాఖలా జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 132 రు పూరా యి 4-13 టులో [ద] వైపు యి 1-00 లు యిందుకు హద్దులు:- [తూ] యీ నెంబరు తా॥ దిగుపాటి వెంటమ్మభూమి [ద] నక్కలకాలవ [ప] యీ నెంబరు తా॥ మిగతభూమి [ఉ] డిటో వదరు హద్దులు మధ్యస్థమైన యి 1-00 భూమిన్ని అందలి నానావిధ ఫలవృక్షములు యీదిమెంటు మామ్మూలు సహా వేలం వాబడును. Upset Price రూ. 4500/- లు.

— గాదెపల్లి సత్యనారాయణ, వాదితాలూకు ప్లీడరు.

బాపట్ల సబ్ కోర్టులో

O. P. No. 23 of 1960.

శేతి శేడి నరసమ్మ —పిటీషనరు.

శేతి శేడి కొండయ్య —రెస్పాండెంటు.

యీ నెంబరులో రెస్పాండెంటుకు యెన్ని పర్యాయములు నోటీసు చేసినను తీసుకొనుట లేదు. గనుక నోటీసునిమిత్తం 31-7-61 తేదీకి వాయిదా వేసియున్నారు.

—విజానుపూడి లక్ష్మణమురళీధరరావు, పిటీషనరు అడ్వకేటు.

పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు,

రంగనాయకులపేట — నెల్లూరు.



విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - బుతుశూలలు - బుతుబద్ధము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50

12 „ „ 4-50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు



పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములకు

గ్యారంటీగ నెమ్మది చేయబడును.

మాతో సంప్రదించండి.

వైద్య విశారద — ఆయుర్వేద:

కాకర్ల వెంకటప్పయ్య,

పక్షవాత స్పెషలిస్టు

కాకర్లవారివీధి — నెల్లూరు

ఈవారంలో మనదేశం

(3-వ పేజీ కొరవ)

ప్రపంచంనుంచి కామన్‌వెల్తురాజ్యాల అభిప్రాయాలనుంచి లెలుసుకోకనే నిమిత్తం బ్రిటిష్‌మంత్రివర్గ రాయబారమొకటి ఇండియా వచ్చేసింది. బ్రిటిష్ వైమానికశాఖామంత్రి పీటర్ థార్నీక్రాఫ్ట్ వాయిశ్వాన, బ్రిటిష్ లేబర్‌మంత్రి జాక్ హేర్, దండకారణ్యాల్లోవారం రాజధాని ఢిల్లీకివచ్చేసి ప్రధాని శ్రీ నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ ప్రభృతులతో సమాలోచనలు జరిపారు. ఐరోపాలోని ఆరుసామ్రాజ్యాల ఆర్థికవ్యవస్థను సుస్థిరం చేసేందుకు యీ ఐరోపా సమష్టి మార్కెట్ వుద్దేశించబడింది. ఇందులో ఫ్రాన్స్, బెల్జియం, లక్సెంబర్గు, నెదర్లాండ్సు, ఇటలీ, ప. జర్మనీ పశ్చిమదేశాలు. ఇందులో ఆస్ట్రియా, డెన్మార్క్, నార్వే, పోర్చుగల్, స్వీడన్, స్విట్జర్లాండు, బ్రిటన్ దేశాలను చేర్చడానికి తీవ్రప్రయత్నం జరుగుతున్నది. అందులకై ఒత్తిడిసూడ తీసుకరాబడుతున్నది. దీనిలో బ్రిటన్‌చేరడంసూడ అంత లాభదాయకంగాదు. బ్రిటన్ యొక్క ఎగుమతులలో నూటికి 14 వంతులే ఐరోపా సమష్టి మార్కెట్‌కు వెడుతాయి. ప్రిఫరెన్సుపేట అనేక ఎగుమతుల సౌకర్యాలు పొందుతున్న బ్రిటన్ దీనిలోచేరితే కామన్‌వెల్తురాజ్యాల ఎగుమతులమీద క్రొత్తసుంకాలు విధించవలసి వస్తుంది. కాబట్టే మలయా మినహా కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వగైరా కామన్‌వెల్తురాజ్యాలు, ఐరోపా సమష్టిమార్కెట్‌లో బ్రిటన్ చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నవి. బ్రిటన్ యొక్క మొత్తం రు 600 కోట్లలో ఇండియాఒక్కటే రు 175 కోట్ల మేర బ్రిటన్‌కు ఎగుమతులు పంపుతున్నది. కామన్‌వెల్తు ప్రిఫరెన్సులవల్ల ఇండియా అనేక సౌకర్యాలను పొందుతున్నది. బ్రిటన్ అందులోచేరితే, ఇండియా రు 18 కోట్ల విదేశీ మారకాన్ని కోల్పోవలసివస్తుంది. ఈ సంఘంలో ఇండియా అసోసియేట్ పథ్యాన్ని కలిగియుండవచ్చునని సూచనసూడ ప్రయోజకరమైనది. థార్నీక్రాఫ్ట్ రాయబారం ఫలప్రదమైనదీ లేనిదీ యింకా వెల్లడికాలేదుగాని ఐరోపా సమష్టిమార్కెట్‌లో ఇండియా చేరకుండడమే మంచిది. బ్రిటన్ యీ విషయంలో మెండిపట్టుబడితే, కామన్‌వెల్తు నుండి వైదొలగుతామని స్పష్టపరచడం ముఖ్యోపరం.

నాయకత్వానికి గుజరాత్‌లో కుస్తీ

తెరమాటున కడివుండిన గుజరాత్ రాజకీయాలు రచ్చకెక్కి విచిత్ర ధోరణిలో వర్ధిల్లుతున్నవి. గుజరాత్ కాంగ్రెసులో నాయకత్వానికి పెనుగులాట ప్రారంభమైంది. ఈ రాష్ట్రంలో నాయకత్వం ఎవరిదన్న సమస్యపై గొప్ప కుస్తీ జరుగుతున్నది. జవరల్ ఎన్నికలకు ఏడు మాసాలముండి యీ పారి గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి ఎవరు నాయకుడు కావలెనన్న సమస్యపై గుజరాత్ కాంగ్రెసు నాయకులు నిర్ణయం చేయాలనుకున్నారు. గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు నాయకులే కాకుండ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ, మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్‌సూడ గుజరాత్ కుస్తీలో పట్టుపట్టుండడం గమనార్హమైన విషయం. ఇదేందు వరుసగా అధికారంలో వున్న కాంగ్రెసు వాదులు పదవినుండి విరమించాలనే మాత్రాన్ని గుజరాత్ పరిదేశ్ కాంగ్రెస్ నాయకులు అమలు జరచాలని పట్టుపట్టిస్తున్నారు. ఈ పదేళ్ల మాత్రాన్ని అమలుజరిచే విషయంలో గుజరాత్ కాంగ్రెసులో అభిప్రాయ భేదాలేర్పడినవి. ఈ మాత్రాన్ని రు. వ. తిప్పక అమలు జరచాలని మొరార్జీపర్గంపట్టుబడుతున్నది. దీనివలన జరిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ బీవరాజ్ మెహతాను లొంగించాలని, వారి స్థానంలో శ్రీ బల్వంతరాయ్ మెహతాను గద్దెనెక్కించాలని వారి పట్టుదల. బల్వంతరాయ్ మెహతాను మొరార్జీ బలపరిస్తే బీవరాజ్ మెహతాను ధేబర్ బలపరుస్తున్నారు. ఈ నాయకత్వపు పెనుగులాటలో గుజరాత్ ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టబడుతున్నవి. పదేళ్ల మాత్రాన్ని అమలు జరచాలనే గుజరాత్ కాంగ్రెసు నాయకుల నాటకం శ్రీధాని శ్రీ నెహ్రూకు చెవికి సోకడం, ఆ మాత్రాన్ని ఆయన గర్హించడం, భావనగర్‌లో ఆ మాత్రాన్ని తిరిపిపాదించిన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి మూడ అది మంత్రుల కుద్దేశించబడిందేగాని దానికీ కాంగ్రెస్ కాసన పథ్యుల పొలక్షకు సంబంధంలేదని వారు వివరించేసినప్పటికూడ గుజరాత్ కాంగ్రెస్‌లోని మొరార్జీ వర్గం కట్టుబట్టడం ఆశ్చర్యకరంగా వుంది. గుజరాత్ కాంగ్రెసు వ్యవహారాలలో "బయటివారి" ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షుని జోక్యాన్ని కోరినందుకు, మొరార్జీ కక్షిలిష్టను దెబ్బతీసినందుకు ముఖ్యమంత్రి శ్రీ బీవరాజ్ మెహతాను కొందరు గుజరాత్ కాంగ్రెసు నాయకులు విమర్శించారంటే గుజరాత్ రాజకీయాలు ఏ ఒరవడిలో తీర్చబడుతున్నవో గమనార్హమైన విషయం. ఇంతటా గుజరాత్ నాయకత్వకుస్తీ ఎట్లా పరిణమిస్తుందో యిప్పుడే చెల్చిచెప్పడం కష్టం.

ప్రాథమిక విద్యా వారోత్సవం

తడ

జిల్లా ప్రాథమిక పాఠశాలలో నిర్బంధోచిత విద్యా సప్తాహం, గత 20 తేది మలయాళ డాక్టరుగా కనిపెట్టిన్న శ్రీ కె. యం. రెడ్డిగారి అధ్యక్షతన పథరిగింది. శ్రీ కె. యం. రెడ్డిగారిపత్నిగారూడా యిందు పాల్గొన్నారు. శ్రీయుతులు పై. రామకృష్ణారెడ్డి, సి. పుల్లయ్య, యస్. నరేంద్రబాబు, ఎస్. శ్రీనివాసరావు, ఏ. వి. కృష్ణయ్య ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ పి. వెంకురావు వందనములతో, అల్పాహార విందుతో కార్యక్రమం సమాప్తమైనది.

—పి. వి.

వెంకటాచలం

వెంకటాచలం సమితిలోని 57 గ్రామాలలో ప్రాథమిక విద్యావారోత్సవాలు జరుపబడి, పథిలు సమావేశాలు, వినోద విజ్ఞాన కార్యదర్శనలద్వారా ప్రాథమిక విద్యా ప్రాముఖ్యతనుగూర్చి విపులీకరించబడింది. మనుబోలు సుబ్రహ్మణ్యపూడి, పిక్కిలింపాడు, పడిసంటపాళెం, పూడిచర్ల, పాట్లదేపాడు, ఇసకపాళెం, కమతచర్లపాడు మొన్నగు గ్రామాలలో ఉచిత మధ్యాహ్నభోజన పథకం ఏర్పాటు కూడా జరుగుతున్నది. —ఎస్. వెంకటరాజు

వెంకటగిరి

రెండవ ప్రణాళికాంతానికి ఈ సమితిలో 110 స్కూళ్లున్నాయి. మూడవ కార్యాచరణ చివరకు యీ సంఖ్య రెట్టింపు అవుతుంది. నిర్బంధ విద్యాకార్యాచరణ యీ సమితిలో 328 బాలబాలికలను పాఠశాలలకు రప్పిస్తుంది. 25 మంది శిక్షిత్తు ఉపాధ్యాయులమీద, పాఠశాలా పరికరాలమీద మొత్తంగా 17,335. 3,750 రూపాయలు ఖర్చుకాగలవు. ఈ సమితిలో ప్రభుత్వం పాలసు ఉచిత మధ్యాహ్న భోజన కేంద్రాలను నిర్వహిస్తున్నది. గ్రామస్థులనుండి ధాన్యంసేకరించి మరొక అయిదారు కేంద్రాలను ప్రారంభించుటకు పథకం జరుగుతున్నది.

* * *

వెంకటగిరిలోని ఐదిపిల్లలకు ఉచిత మధ్యాహ్నభోజన పథకాని కర్పించుటకు శ్రీమతి లోకాభ రుక్మిణమ్మగారి అధ్యక్షతన ఉన్న మహిళామండలి వెయ్యిరూపాయల విరాళాలను సేకరించింది. రుక్మిణమ్మ, ఉపాధ్యక్షురాలి శ్రీమతిటి. రామలింగేశ్వరమ్మగారలు విద్యావారంలో ఇల్లిల్లుతిరిగి యీ నిధిని సేకరించారు. ఇప్పటికి 200 సభ్యోదయ పాత్రలను వుంచారు, మరొక 300 లుగా పెట్టాలని ఆలోచన. —జి. పా. సం. అ.

వరికుంటపాడు

గత 17 తేది పంచాయతీ అధ్యక్షుడు శ్రీ యస్. వి. నరసయ్య అధ్యక్షతన పథరిగింది. బి. డి. ఓ. శ్రీ కె. జగార్దనం, యస్. డి. వో శ్రీ బి. వెంకట్రామయ్య, హెడ్మాస్టరు శ్రీ పి. అంజనాద్రిగారలు ఉపన్యసించారు. ఈ గ్రామంలోవున్న స్కూలుకు పోతగిన పిల్లల 25 మందినీకూడా పాఠశాలకు పంపుటకు ఏమయినతో ఒక సంఘం ఏర్పడింది. పలకలు వగైరాలు ఉచితంగా యిచ్చుటకు శ్రీ పరాలు ఆదినారాయణశెట్టి, శ్రీ పాధు కొండయ్యనాయుడుగారలు వాగ్దానంచేశారు.

—— —రాజా.

ఒంగోలు డి. ము. కోర్టులో

సూట్‌లు 463 of 60. E. P. 894 of 60.

రామిసేని కోటయ్య —వాది

కనుమర్తి అంజయ్య —ప్రతివాది

గుంటూరు డి॥ ఒంగోలు పబ్ లిక్‌లో చేసిన కారుమంచి గ్రామంలో ప్రతివాది కా॥ వేలం కావలసిన స్థిరాస్తి వివరం.

(1) పర్వి నె 87 ఉ యి 2–62 ట్లు పర్వి నె 89 ఉ యి 0–65 ట్లు పర్వి నె 108 ఉ యి 1–25 ట్లు కల్లం యి 4–52 ట్లల్లో ప్రతివాదికి మాకుగల పనస్టివ ఉ 0–12½ ట్లు మెట్టభూమి మనూరు క్రయం రు. 200/- లు.

యీ ఆస్తిని పైకోర్టు వారియొక్క 1–8–61 తేదిన పగలు 11 గంటలకు వేలం జేయబడును. ఫర్దరు హిరింగు 8–8–61.

—ఎం. రామసుందరం, వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 255 of 55. E. P. 183 of 60.

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటీషనరు

2. ఖాజాదావూద్ హుస్సేనిసాహెబు చేట్టి (వుద్దూ మున్సి వి. ఆర్. హైస్కూలు) 6. వీవీ సాహెబా (హోలాయగుంట మైనవద్ద టీచరు, పూటుఊరహోస్టు) వగైరాలు—రెస్పాండెంట్లు

యీ డిక్రీ షెడ్యూలు ఆస్తికి యీలం వరస్తులు నిర్ణయించుటకుగా 11.8.61 తేదికి వాయిదా జేయబడియున్నది అదేరోజ పగలు 11 గంటలకు 2. 6 రెస్పాండెంట్లు కోర్టుకు హాజరుకాయెదల పదరు వరస్తులు వారిపక్షాన తీసుకొనబడును.

—మేనకూరు అపిశేషారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

శ్రీ బాపూజీ గ్రంథాలయ భవన నిర్మాణ సహాయార్థం

28-7-61 శుక్రవారం రా. 10 గం.

కురుగొండలో

చింతామణి

నాటకము ప్రదర్శింపబడును.

బిళ్వ: డాక్టర్ సి. రంగస్వామి అయ్యంగార్ - (బంగోలు)

భవాని: జి. రమణారావు - (నెల్లూరు)

సుబ్బిశెట్టి: ముమ్మారెడ్డి అదినారాయణరెడ్డి.

దామోదరం: బి. పెంచలయ్య

చింతామణి: శ్రీమతి పూర్ణిమ (ఏలూరు)

రాధ: శ్రీమతి కె. సుందరమ్మ (మూలపిల్లఫేమ్ - మద్రాస్)

శ్రీహరి: సూరవరపు వెంకటేశ్వర్లు (విజయవాడ)

చిత్ర: కుమారి లీల - (మద్రాస్)

వీరిచే స్పెషల్‌డాన్సు చేయించబడును.

రేట్లు:- డోనర్సు ప్రత్యేకం. కుర్చీ 3/- బెంచి 2/- చాప 1/- నేల 0-8-0

నెల్లూరుజిల్లా (E. A. Tr.) కోర్టులో

I. A 331/61. O. P. 2293/53.

అమిరిశెట్టి వెంకటసుబ్బయ్య వగైరాలు

I. A. 333/61. O. P. 2294/53.

ఆర్. వి. రాజగోపాలక్ వగైరాలు

O. P. 2295/53. కె. వెంకటరమణమ్మ

I. A. 335/61. O P. 2296/53.

పర్వతాల్లో రామచాధమ్ వగైరాలు

బోడగుడిపాడు - కావలి తాలూకా.

పైపిటిషనర్లు బోడగుడిపాడు గ్రామ పైపల్ కాంపెక్ నేమక రు. 39,975/- లలో వారివారికిగల 1.0.3½ భాగ దాయాపాపైకం తీసికొనుటకు పిటిషన్లు దాఖల్ చేసివున్నారు. అబ్జక్షన్లు, చార్జీలు, బాకీదారులు వారికి ఏమైన అక్షేపణయున్న వారుగాని, వారితరపు వకీల్లుగాని 22–8–61 తేదిన పగలు 10 గంటలకు పైకోర్టుకు హాజరై తెలుపుకొనవచ్చును.

—నే. శ్రీకృష్ణమూర్తి,
అధివక్త (పిటిషనర్లు.)

ధర్మవరం డి॥ ము॥ కోర్టులో

S. C. 81 of 60. E. P. 67 of 61.

మేకలచెర్వు మల్లిరెడ్డి S/o మల్లిరెడ్డి, కురుమూమిడి - కదిరితాలూకా —వాది.

దగ్గబంధం వెంకటరెడ్డి S/o చిన్నరామణప్ప, మేకలచెర్వు - H. O. మలమాదగల్లి - కదిరితాలూకా —కౌంటరువాది.

వాదిపరం యీలం యిస్తిహాయ:-

పై పెండు డిక్రీబాకీగాను వాది ప్రతివాదియొక్క యీ క్రిందవరసని షెడ్యూలు దాఖలా స్థావరాస్తులు యీలానికి కోరినాడు. వేలము వాయిదా 14–8–1961 తేదికి వున్నది.

— షెడ్యూలు —

అనంతపురం రి. డి. కదిరి పబ్ డి. కదిరి తాలూకా మేకలచెర్వు గ్రామం పొలంలో:-

(1)	ప. ఖుష్కి	154	0-49	0-9-0
(2)	,,	220	0-40	0-7-0
(3)	,,	221	0-65	0-15-0
(4)	,,	448	0-06	0-1-0

½ భాగం చుట్టుపక్కలు.

—ఎ. సుబ్బారావు - వాదిఅడ్వకేటు.

Ed. Editor Pled and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore